# గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం






జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 4 అక్టోబర్ 2026 పేజీలు : 8


## జేబీసీసీఐ--12 ఏర్పాటుకు

# కోల్ ఇండియా శ్రీకారం

సెక్షన్ 14 నుంచి మినహాయింపు కోరుతూ బొగ్గు మంత్రిత్వ శాఖకు లేఖ

సెప్టెంబర్ 3న మినహాయింపు కోరిన బీఎంఎస్, హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, సీఐటీయూ




## పెండింగ్ దరఖాస్తుల సత్వర

# పరిష్కారానికి చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** పెండింగ్ దరఖాస్తుల సత్వ ర పరిష్కారానికి అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, మంచిర్యాల రాజ స్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, ఉపతహసిల్దార్లు, మండల సర్వేయర్లతో రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలు, పెండింగ్ దరఖాస్తులు, భూ సమస్యల పరిష్కారం, భూ రీ-సర్వే ప్రక్రియ, భూ భారతి

## ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌తో

# మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రయాణం



### సహచర మంత్రులు, సామాన్య ప్రయాణికులతో కలిసి బస్సు, మెట్రోలో ప్రయాణం

హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణాను మరింత సౌకర్యవంతంగా, సమగ్రంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌ను ప్రజలకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం



# ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌తో మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రయాణం

## సహచర మంత్రులు, సామాన్య ప్రయాణికులతో కలిసి బస్సు, మెట్రోలో ప్రయాణం






**మంచిర్యాల, 3,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణాను మరింత సౌకర్యవంతంగా, సమగ్రంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌ను ప్రజలకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆయన సహచర మంత్రులు, సామాన్య ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సు, మెట్రో రైలులో ప్రయాణించారు. మొదట బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు మెట్రో రైలులో ప్రయాణించిన మంత్రి, అక్కడి నుంచి ఆర్టీసీ బస్సులో సచివాలయం వరకు వెళ్లారు. ఈ సందర్భంగా మెట్రో, బస్సులో ప్రయాణిస్తున్న ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మొదటి మైలు నుంచి చివరి మైలు వరకు ప్రజలకు సులభమైన కనెక్టివిటీ అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న రవాణా సంస్కరణల్లో భాగంగానే ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌కు శ్రీకారం చుట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థపై ప్రయాణికుల అనుభవాలను నేరుగా తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా రవాణా సదుపాయాలను మరింత మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు ప్రయాణాన్ని మరింత సులభతరం చేసే ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి 40 శాతం లాభాల వాటా చెల్లించాలి



పీ.ఎల్.ఆర్. బోనస్‌ను రూ.1.15 లక్షలకు పెంచాలి

టీ.ఎన్.టీ.యూ.సీ. నాయకుల డిమాండ్

**మంచిర్యాల, 3,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి యాజమాన్యం 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, అందులో 40 శాతం లాభాల వాటాను కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టీ.ఎన్.టీ.యూ.సీ. నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బెల్లంపల్లి డివిజన్ కైరిగూడ ఓపెన్ కాస్ట్ జనరల్ మేనేజర్‌కు టీ.ఎన్.టీ.యూ.సీ. ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని నాయకులు తెలిపారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ 60 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించగా, 58 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించిందని పేర్కొన్నారు. సంస్థ ప్రగతికి కార్మికులు పునాదులుగా నిలుస్తున్నందున, వాస్తవ లాభాలను ప్రకటించి 40 శాతం లాభాల వాటాను చెల్లించే తేదీని వెంటనే ఖరారు చేయాలని కోరారు. అలాగే దీపావళికి ముందు చెల్లించే ప్రాఫిట్ లింక్డ్ రివార్డ్ స్కీమ్ (పీ.ఎల్.ఆర్.) బోనస్‌ను రూ.1,15,000కు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,000 చెల్లించిన నేపథ్యంలో, ఈసారి కూడా పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని కోరారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం నెలకు రూ.26,000కు తగ్గకుండా వేతనం అందించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. కోల్ ఇండియాలో మాదిరిగా సింగరేణిలో కూడా ఫస్ట్ కేటగిరీ వేతనం చెల్లించాలని, సి.పి.ఆర్.ఎం.ఎస్.లో అధికారులు, కార్మికులు అనే వ్యత్యాసం లేకుండా రూ.25 లక్షల వరకు వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌ను పెంచాలని, సింగరేణిలోని అండర్‌గ్రౌండ్, ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు సరైన పనిముట్లను తక్షణమే సరఫరా చేయాలని కోరారు. పనిముట్ల కొరతతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ, వాటిని సమకూర్చాల్సిన గుర్తింపు కార్మిక సంఘం, ప్రాతినిధ్య సంఘాలు వినతిపత్రాలు ఇవ్వడం వరకే పరిమితం కావడం సరికాదని విమర్శించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సింగరేణి వాస్తవ లాభాలను తక్షణమే ప్రకటించి కార్మికులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో టీ.ఎన్.టీ.యూ.సీ. ఆధ్వర్యంలో అన్ని జి.ఎం. కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఎస్ఆర్‌పీ-3 గనిలో ప్రమాదం.. కార్మికుడి బొటనవేలికి గాయం

కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలి

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు

మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు



**మంచిర్యాల, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** ఎస్ఆర్‌పీ-3 గనిలో ప్రమాదంలో గాయపడిన కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)నాయకులు కోరారు శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ-3 గనిలో శనివారం ఉదయం జరిగిన ప్రమాదంలో కార్మికుడు దుర్గం శంకర్ గాయపడ్డాడు. సపోర్ట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన ఉదయం బదిలీలో భాగంగా సర్ఫేస్‌పై పైపులు కట్ చేస్తుండగా, ప్రమాదవశాత్తు మిషన్ జారడంతో కుడిచేతి బొటనవేలికి గాయమైంది. ప్రమాదం విషయం తెలుసుకున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా వెంటనే ఆర్కే-8 డిస్పెన్సరీకి చేరుకుని కార్మికుడిని పరామర్శించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆయన్ను ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏరియా ఆసుపత్రిలో వైద్యాధికారితో మాట్లాడిన యూనియన్ నాయకులు కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దీంతో తదుపరి చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని అమోర్ ఆసుపత్రికి రిఫర్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి మురళి చౌదరి, గునిగంటి నర్సింగరావు పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌పీ-3 గనిలో కార్మికుడికి ప్రమాదం

పరామర్శించిన టిబిజికెఎస్ నాయకులు

మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు



**మంచిర్యాల, 3,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఎస్ఆర్‌పీ-3 గనిలో శనివారం మొదటి బదిలీలో విధులు నిర్వహిస్తున్న సపోర్ట్‌మెన్ కార్మికుడు దుర్గం శంకర్ ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఆయన కుడిచేతి బొటనవేలికి తీవ్ర గాయం కావడంతో అధిక రక్తస్రావం జరిగింది.విషయం తెలుసుకున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు వెంటనే కార్మికుడిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులతో మాట్లాడి హైదరాబాద్‌లోని అమోర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేయించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ పొగాకు రమేష్, సెంట్రల్ నాయకులు నీలం సదయ్య, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శులు గడ్డం మైపాల్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, ఎస్ఆర్‌పీ-3 గని ఫిట్ సెక్రటరీ తీగల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న ప్రజావాణి రద్దు



**ఆసిఫాబాద్, అక్టోబరు 3 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలో ఈ నెల 5న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 5న నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణికి వివిధ మండలాల నుంచి ప్రజలు, అర్జీదారులు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తుంటారు. అయితే ఈ నెల 5న కార్యక్రమం నిర్వహించకపోవడంతో సమస్యలపై వినతులు అందించేందుకు వచ్చే ప్రజలు, అర్జీదారులు విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు. అనవసరంగా జిల్లా కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా ముందుగానే ఈ సమాచారాన్ని గమనించాలని కోరారు. ప్రజలు, అర్జీదారులు అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**





**ఆసిఫాబాద్, అక్టోబరు 3 ప్రజా జ్యోతి** వయోవృద్ధుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వయోవృద్ధులు భావితరాలకు దిక్సూచి లాంటివారని అన్నారు. కుటుంబాన్ని నిలబెట్టేందుకు వారు ఎదుర్కొన్న కష్టాలు, అనుభవాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వృద్ధులను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని తెలిపారు. 60 ఏళ్లు దాటిన మహిళలు మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరితే పరస్పర సహకారం, భరోసా లభిస్తుందని సూచించారు. వృద్ధుల సమస్యలు, సంక్షేమ పథకాల వివరాల కోసం ఎల్డర్‌లైన్ టోల్‌ఫ్రీ 14567కు సంప్రదించవచ్చని తెలిపారు.కార్యక్రమంలో భక్తిగీతాలు ఆలపించిన రాజేశ్వరి, భూదేవిని కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. మహిళా సమాఖ్య సభ్యులు, డీపీఎంలు, ఏపీఎంలు, సెర్ప్ సిబ్బంది, వయోవృద్ధులు పాల్గొన్నారు.

# డీసీసీ కార్యాలయం నుంచి హైదరాబాద్ వైపు..

కొనసాగిన కాంగ్రెస్ యువత మహా పాదయాత్ర
సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి
ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి
ప్రజా పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తున్న యువత
హైదరాబాద్ దిశగా అడుగులు



**ఆసిఫాబాద్, అక్టోబరు 3 ప్రజా జ్యోతి** బంబర నుంచి హైదరాబాద్‌కు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన కాంగ్రెస్ యువకుల మహా పాదయాత్ర రెండో రోజు శనివారం కొనసాగింది. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో బస చేసిన పాదయాత్రికులు శనివారం ఉదయం 6 గంటలకు హైదరాబాద్ వైపు తమ ప్రయాణాన్ని కొనసాగించారు.పాదయాత్ర ప్రారంభ సమయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్‌కుమార్ పాదయాత్రికులను కలిసి అభినందించారు. మార్గమధ్యంలో ప్రజలను కలుస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ప్రజా పాలనను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లే లక్ష్యంతో యువకులు చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా కొనసాగాలని ఆత్రం సుగుణక్క ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాదయాత్రికులు జాడే కిషోర్, చునర్కర్ రాజేశ్వర్, శనిగరపు వినోద్, రామారావు, కోట్రగడే వసంత్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికవర్‌లో ఎన్ఈహెచ్ఎస్ అమలుపై పరిశీలన

**సీనియర్ అసిస్టెంట్ స్వప్నను పరామర్శించిన టీఎన్‌జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్**



**మంచిర్యాల, 3,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి అక్కల స్వప్న అనారోగ్య సమస్యలతో కరీంనగర్‌లోని మెడికవర్ హాస్పిటల్‌లో చేరి ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం ద్వారా చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టీఎన్‌జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన నూతన ఆరోగ్య పథకం ఆసుపత్రిలో సక్రమంగా అమలవుతున్న తీరును మారం జగదీశ్వర్ పరిశీలించారు. మెడికవర్ హాస్పిటల్‌లో నూతన ఆరోగ్య పథకం సేవలు వంద శాతం సమర్థవంతంగా అమలవుతున్నాయని చికిత్స పొందుతున్న సీనియర్ అసిస్టెంట్ అక్కల స్వప్న తెలిపారు. మారం జగదీశ్వర్ వెంట టీఎన్‌జీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అక్కల స్వప్నను పరామర్శించి, ఉద్యోగుల ఆరోగ్య సేవలపై ప్రత్యేకంగా పరిశీలన చేసిన టీఎన్‌జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్‌కు మంచిర్యాల జిల్లా కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని ఉద్యోగులకు నూతన ఆరోగ్య పథకం ద్వారా కరీంనగర్‌లోని మెడికవర్ హాస్పిటల్‌తో పాటు రేణే హాస్పిటల్‌లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ఉద్యోగులందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని గడియారం శ్రీహరి కోరారు.

# ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా సకాలంలో సరుకుల పంపిణీ పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**మంచిర్యాల, 3,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా సరుకుల పంపిణీ, నిల్వలు, రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ , పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్లతో కలిసి ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జిలు, డిప్యూటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్లతో సరుకుల పంపిణీ, నిల్వలపై సమీక్ష శనివారం సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జిలు, డిప్యూటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. ఎంఎల్ఎస్ పాయింట్లకు అవసరమైన మేరకు సరుకులను సకాలంలో లిఫ్ట్ చేసుకోవాలని, లబ్ధిదారులకు సరుకుల పంపిణీని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంఎల్ఎస్ పాయింట్లలో స్టాక్‌కు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. ప్రతి నెల స్టాక్ వివరాలను పరిశీలించి, సంబంధిత రికార్డులతో పూర్తి స్థాయిలో రీకన్సిలియేషన్ నిర్వహించాలని ఆదేశించారు. సరుకుల నిల్వలు, పంపిణీ, లిఫ్టింగ్ తదితర అంశాలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు....!

## శ్రమ ఒకటే.. హక్కులు ఎందుకు వేరు....?

### కరగని కష్టాలు.. నెరవేరని హక్కులు

**మంచిర్యాల, 3,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి అంటే కేవలం బొగ్గు సంస్థ మాత్రమే కాదు.. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు, విద్యుత్ ఉత్పత్తికి, పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన సంస్థ. వేలాది కుటుంబాలకు జీవనాధారమైన సింగరేణి అభివృద్ధిలో శాశ్వత ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల శ్రమ కూడా కీలక పాత్ర పోషిస్తోంది. అయితే సంస్థ ఉత్పత్తిలో భాగస్వాములుగా ఉన్న కార్మికుల మధ్య ఉద్యోగ హోదా ఆధారంగా వేతనాలు, వైద్య సదుపాయాలు, బోనస్, ఉద్యోగ భద్రత, కుటుంబ సంక్షేమం వంటి అంశాల్లో వ్యత్యాసాలు ఉండటంపై సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉంది. కార్మిక వర్గాల అంచనాల ప్రకారం సింగరేణిలో సుమారు 39 వేల మంది శాశ్వత ఉద్యోగులతో పాటు దాదాపు 30 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారు. అంటే సంస్థ ఉత్పత్తి, నిర్వహణ కార్యకలాపాల్లో పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు భాగస్వాములుగా ఉన్నారు. ఒకే గనిలో, ఒకే ప్రమాదకర వాతావరణంలో, ఒకే యంత్రాల మధ్య పనిచేస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో తోడ్పడుతున్నప్పటికీ, వారి ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, సంక్షేమానికి సంబంధించిన అంశాలు మరింత ప్రాధాన్యంతో పరిశీలించాల్సి ఉంది. సింగరేణి టెండర్ నిబంధనల్లో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం, బ్యాంకు ఖాతాల ద్వారా వేతనాలు జమ చేయడం, ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్), ఈఎస్ఐ, బోనస్ వంటి చట్టబద్ధ ప్రయోజనాలకు సంబంధించిన నిబంధనలు ఉన్నట్లు సంస్థ పత్రాలు సూచిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో సంబంధిత చెల్లింపుల ఆధారాలు సమర్పించిన తర్వాతే కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపులు జరిగే విధానం కూడా ఉంది. అయితే ఈ నిబంధనలు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలవుతున్నాయా? కార్మికులకు రావాల్సిన వేతనాలు, ఇతర ప్రయోజనాలు సకాలంలో అందుతున్నాయా? అనే అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. బోనస్‌తోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయా? 2024లో తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తొలిసారిగా రూ.5,000 బోనస్ ప్రకటించింది. అప్పట్లో సుమారు 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఈ ప్రయోజనం కల్పించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 2025లో బోనస్ మొత్తాన్ని రూ.5,500గా ప్రకటించింది. కాంట్రాక్ట్ కార్మికుల సేవలను గుర్తించడంలో ఇది ఒక ముందడుగు అయినప్పటికీ, పండుగల సమయంలో బోనస్ అందించడంతో పాటు వారి మొత్తం ఉద్యోగ జీవితానికి భరోసా కల్పించడం మరింత ముఖ్యమైనది. వేతనాలు, సెలవులు, వైద్యం, బీమా, సామాజిక భద్రత, కుటుంబ సంక్షేమం వంటి అంశాల్లోనూ తగిన రక్షణ కల్పించాలి. బొగ్గు గనుల్లో పని సాధారణ ఉపాధి కాదు. భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు, భారీ యంత్రాలు, పేలుడు పదార్థాలు, బొగ్గు దుమ్ము, శబ్దం, అధిక ఉష్ణోగ్రతలు, కొండచరియలు, యంత్ర ప్రమాదాలు వంటి అనేక ముప్పులను కార్మికులు ఎదుర్కొంటారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు కూడా తగిన భద్రతా శిక్షణ, నాణ్యమైన రక్షణ పరికరాలు, క్రమం తప్పని వైద్య పరీక్షలు, అత్యవసర చికిత్స, ప్రమాద బీమా, చట్టప్రకారం పరిహారం అందేలా చూడాలి. ప్రమాదం జరిగిన తర్వాత పరిహారం అందించడం కంటే ప్రమాదం జరగకుండా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలి. కార్మికుడి ఉద్యోగ హోదాతో సంబంధం లేకుండా పని ప్రదేశంలో భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షణ చేపట్టాలి. కాంట్రాక్ట్ విధానంలో మరో ప్రధాన సమస్య ఉద్యోగ నిరంతరత. ఒక కాంట్రాక్టర్ స్థానంలో మరొక కాంట్రాక్టర్ వచ్చినప్పుడు, అదే పని కొనసాగిస్తున్న కార్మికుడి ఉపాధి, వేతనం, సేవా కాలం, ఇతర ప్రయోజనాలపై ప్రభావం పడకుండా తగిన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్ మార్పు సంస్థకు పరిపాలనా ప్రక్రియ అయినప్పటికీ, కార్మికుడి కుటుంబ భవిష్యత్తును ప్రభావితం చేసే అంశంగా మారుతోంది. అందువల్ల కాంట్రాక్టుల మార్పు సమయంలో కార్మికుల సేవా వివరాలు, వేతన చెల్లింపులు, పీఎఫ్, ఈఎస్ఐ తదితర ప్రయోజనాలకు సంబంధించిన రికార్డులను పారదర్శకంగా నిర్వహించాలి. సంస్థ చెల్లించే మొత్తం, కాంట్రాక్టర్‌కు చెల్లించే మొత్తం, చివరకు కార్మికుడికి అందే వేతనం మధ్య పారదర్శకత ఉండేలా డిజిటల్ పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. దాదాపు 30 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల ఉపాధితో వేలాది కుటుంబాల జీవన భద్రత ముడిపడి ఉంది. వారి పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, గృహ అవసరాలు, కుటుంబ భవిష్యత్తు ఉద్యోగంపై ఆధారపడి ఉన్నాయి. ఈ నేపథ్యంలో దీర్ఘకాలంగా శాశ్వత స్వభావం కలిగిన పనుల్లో నిమగ్నమైన కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితిని ప్రత్యేకంగా సమీక్షించాల్సిన అవసరం ఉంది. పని స్వభావం, సేవా కాలం,



అర్హతలు, వర్తించే చట్టాలు, నియామక నిబంధనలను పరిగణనలోకి తీసుకుని శాశ్వతీకరణకు సంబంధించిన అంశాలను న్యాయబద్ధంగా పరిశీలించాలి. శాశ్వతీకరణ సాధ్యం కాని సందర్భాల్లోనూ న్యాయబద్ధమైన వేతనాలు, సామాజిక భద్రత, వైద్యం, బీమా, బోనస్, భద్రతా చర్యలు, కుటుంబ సంక్షేమానికి బలమైన రక్షణ కల్పించాలి. సింగరేణి అభివృద్ధి కోసం కొత్త గనులు, ఆధునిక యంత్రాలు, పెట్టుబడులు, ఉత్పత్తి లక్ష్యాలు ఎంత ముఖ్యమో, ఆ ఉత్పత్తిని సాధించే కార్మికుల భద్రత, హక్కులు, సంక్షేమం కూడా అంతే ముఖ్యం. సంస్థ యాజమాన్యం, ప్రభుత్వం, కార్మిక సంఘాలు సమన్వయంతో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను సమీక్షించి, అమలులో ఉన్న నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలి. కార్మికుల శ్రమకు తగిన గౌరవం, వేతనాలకు న్యాయం, ప్రమాదాల నుంచి రక్షణ, కుటుంబాలకు భరోసా లభించినప్పుడే సింగరేణి అభివృద్ధి మరింత సమగ్రంగా ఉంటుంది. సింగరేణి భవిష్యత్తు కోసం కొత్త గనులు, కొత్త పెట్టుబడులు, కొత్త యంత్రాలు ఎంత అవసరమో, కార్మికుల భద్రత, హక్కులు, సంక్షేమం అంతకంటే తక్కువ కాదని విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ వివరించారు .

# సహారా బాధితుల డిపాజిట్లను వెంటనే చెల్లించాలి

### కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు బాధితుల విజ్ఞప్తి

**మంచిర్యాల, 3,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** సహారా ఇండియా సంస్థలో డిపాజిట్ చేసిన తమ సొమ్మును వెంటనే తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, రేపు కరీంనగర్ పర్యటనకు వస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు సహారా బాధితులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సహారా బాధితుల సమావేశంలో తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కాయకష్టం చేసి, కూలీ నాలీ చేసుకుంటూ భవిష్యత్తు అవసరాల కోసం, పిల్లల చదువులు, పెళ్లిళ్లు, సొంత గూడు నిర్మించుకోవడం కోసం కష్టపడి కూడబెట్టు కున్న ప్రతి రూపాయిని సహారా ఇండియా సంస్థలో డిపాజిట్ చేశామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. డిపాజిట్ల కాలపరి మితి ముగిసి మూడు, నాలుగేళ్లు గడుస్తున్నా తమ సొమ్ము చేతికి అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సహారా బాధితుడు, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లా డుతూ.. దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల మంది సహారా బాధితులకు రూ.2 లక్షల కోట్ల మేర రిఫండ్ చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి డిపాజిట్ సొమ్ము తిరిగి అందకపోవడం తో అనేక కుటుంబాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక కొందరు బాధితులు ఆత్మహత్యలకు పాల్పడిన పరిస్థితులు కూడా ఉన్నాయని తెలిపారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు, చిరు వ్యాపారులు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతోమంది తమ కష్టార్జితాన్ని సహారా సంస్థలో పెట్టుబడిగా పెట్టారని వివరించారు. బాధితుల సమస్యలతో పాటు సహారా సంస్థలో పనిచేసిన సుమారు 16 లక్షల మంది ఉద్యోగులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను కూడా కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలోని బీజేపీ నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సహారా బాధితుల సమస్యలను కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లి, డిపాజిటర్లకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సమావేశం విజ్ఞప్తి



చేసింది. బాధితుల డిపాజిట్ సొమ్మును త్వరితగతిన తిరిగి చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా "సహారా బాధితుల ఐక్యత వర్ధిల్లాలి", "కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహారా బాధితులను ఆదుకోవాలి" అంటూ బాధితులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సహారా బాధితులు గజెల్లి వెంకటయ్య, పులి కృష్ణ, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు రమేష్, మురహరి, ఆర్. రమేష్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# జేబీసీసీఐ--12 ఏర్పాటుకు కోల్ ఇండియా శ్రీకారం

## సెక్షన్ 14 నుంచి మినహాయింపు కోరుతూ బొగ్గు మంత్రిత్వ శాఖకు లేఖ

## సెప్టెంబర్ 3న మినహాయింపు కోరిన బీఎంఎస్, హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, సీఐటీయూ





**మంచిర్యాల, 3,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** కోల్ ఇండియాలో 11వ వేతన ఒప్పందం (ఎన్‌సీడబ్ల్యూఏ--11) గడువు ముగియడంతో 12వ జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ కోల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ--12) ఏర్పాటుకు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ కమిటీ ఏర్పాటుకు మార్గం సుగమం చేసే దిశగా కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) కీలక చర్య చేపట్టింది. పారిశ్రామిక సంబంధాల కోడ్--2020లోని సెక్షన్ 14 నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సెప్టెంబర్ 23న బొగ్గు మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు సమాచారం. అంతకుముందు సెప్టెంబర్ 3న జరిగిన సమావేశంలో బీఎంఎస్, హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, సీఐటీయూ సహా ప్రధాన కేంద్ర కార్మిక సంఘాలు సైతం జేబీసీసీఐ--12 ఏర్పాటుకు సెక్షన్ 14 నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశాయి. తాజా పరిణామాలతో 12వ వేతన ఒప్పంద చర్చలకు సంబంధించిన ప్రక్రియపై బొగ్గు కార్మికుల్లో ఆసక్తి నెలకొంది. ఎన్‌సీడబ్ల్యూఏ--11 గడువు 2026 జూన్ 30తో ముగిసింది. కొత్త వేతన ఒప్పందం రూపకల్పనకు యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య చర్చలు జరిపేందుకు జేబీసీసీఐ--12 ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బొగ్గు పరిశ్రమలో ప్రస్తుతం కొనసాగుతున్న ద్వైపాక్షిక చర్చల వ్యవస్థను కొనసాగించేందుకు అవసరమైన మినహాయింపులు కల్పించాలని కోల్ ఇండియా కోరుతున్నట్లు తెలుస్తోంది. పారిశ్రామిక సంబంధాల కోడ్‌లోని సెక్షన్ 14ను అమలు చేస్తే, ప్రస్తుతం కోల్ ఇండియా స్థాయిలో కొనసాగుతున్న కార్మిక సంఘాల ప్రాతినిధ్య విధానంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని సంస్థ తన లేఖలో పేర్కొన్నట్లు సమాచారం.

**సెక్షన్ 14 నిబంధనలు ఏమిటి....?**

పారిశ్రామిక సంబంధాల కోడ్--2020లోని సెక్షన్ 14 ప్రకారం, ఒక సంస్థలో ఒకే కార్మిక సంఘం ఉంటే దానిని సంప్రదింపుల సంఘంగా గుర్తించే అవకాశం ఉంటుంది. ఒకటి కంటే ఎక్కువ కార్మిక సంఘాలు ఉన్నప్పుడు, 51 శాతం లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికుల మద్దతు పొందిన సంఘాన్ని ఏకైక సంప్రదింపుల సంఘంగా గుర్తించే నిబంధన ఉంది. ఏ సంఘానికీ 51 శాతం మద్దతు లభించకపోతే, నిర్దేశిత సభ్యత్వ అర్హత కలిగిన సంఘాలతో సంప్రదింపుల మండలిని ఏర్పాటు చేసే విధానం అమల్లోకి వస్తుంది. కార్మిక సంఘాల సభ్యత్వాన్ని నిర్ధారించేందుకు రహస్య బ్యాలెట్ నిర్వహించే అవకాశం కూడా ఉంది. అయితే, బొగ్గు పరిశ్రమలో కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కోల్ ఇండియా ప్రధాన కార్యాలయానికే పరిమితం కాకుండా వివిధ అనుబంధ సంస్థల్లో విస్తరించి ఉంది. ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఈసీఎల్), భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్), సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (సీసీఎల్), నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎన్‌సీఎల్), వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (డబ్ల్యూసీఎల్), సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్), మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎంసీఎల్), సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ లిమిటెడ్ (సీఎంపీడీఐఎల్) వంటి సంస్థలు వేర్వేరు చట్టబద్ధ సంస్థలుగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో పరిశ్రమ స్థాయిలో వేతన ఒప్పంద చర్చలు జరిపేందుకు ప్రస్తుత ద్వైపాక్షిక విధానాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని కోల్ ఇండియా అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.

**20 శాతం సభ్యత్వ అర్హతపై చర్చ**

సెక్షన్ 14 ప్రకారం సంప్రదింపుల మండలిలో ప్రాతినిధ్యం పొందేందుకు నిర్దేశించిన సభ్యత్వ అర్హతను అమలు చేయడం వల్ల ప్రస్తుతం కోల్ ఇండియా స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న కొన్ని కేంద్ర కార్మిక సంఘాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్న చర్చ కార్మిక వర్గాల్లో సాగుతోంది. బొగ్గు పరిశ్రమలో సుమారు రెండు లక్షల మంది కార్మిక సంఘాల సభ్యులు ఉన్న నేపథ్యంలో, వివిధ అనుబంధ సంస్థల్లో సభ్యత్వాన్ని లెక్కించడం, రహస్య బ్యాలెట్ నిర్వహించడం, ఆయా సంస్థల సంప్రదింపుల మండళ్లను కోల్ ఇండియా స్థాయిలో సమన్వయం చేయడం పరిపాలనాపరంగా సంక్లిష్టమవుతుందని సంస్థ వాదిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం కొనసాగుతున్న సభ్యత్వ ప్రాతినిధ్య విధానం ద్వారా బొగ్గు పరిశ్రమలో యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరుగుతున్నాయి. కొత్త నిబంధనలను అమలు చేస్తే ఈ విధానంలో మార్పులు రావచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 3న జరిగిన సమావేశంలో బీఎంఎస్, హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, సీఐటీయూ ప్రతినిధులు సెక్షన్ 14 నుంచి మినహాయింపు అంశాన్ని లేవనెత్తడం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా కోల్ ఇండియా సైతం మినహాయింపు కోరుతూ మంత్రిత్వ శాఖకు లేఖ రాయడంతో జేబీసీసీఐ--12 ఏర్పాటు ప్రక్రియపై మరింత ముందడుగు పడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

**జనరల్ మేనేజర్ స్థాయి అధికారి లేఖపై ప్రశ్నలు**

కోల్ ఇండియా మొత్తం గ్రూపునకు సంబంధించిన పారిశ్రామిక సంబంధాల వ్యవస్థపై కీలకమైన అంశాన్ని బొగ్గు మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లేందుకు సంస్థ చైర్మన్ స్థాయి నుంచి కాకుండా జనరల్ మేనేజర్ స్థాయి అధికారి ద్వారా లేఖ పంపడంపై కొన్ని వర్గాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. పర్సనల్ కోఆర్డినేషన్, కోడ్ 96(1), పారిశ్రామిక సంబంధాల విభాగానికి చెందిన జనరల్ మేనేజర్ దుర్గా శంకర్ ప్రసాద్ ఈ లేఖ పంపినట్లు సమాచారం. గతంలో 2014, 2023, 2024 సంవత్సరాల్లో ఇలాంటి మినహాయింపులకు సంబంధించి చైర్మన్ స్థాయి నుంచి లేఖలు పంపినట్లు కొన్ని వర్గాలు ప్రస్తావిస్తున్నాయి. ఈసారి జనరల్ మేనేజర్ స్థాయి అధికారి ద్వారా లేఖ పంపడంపై కార్మిక సంఘాల్లో చర్చ జరుగుతోంది. అయితే, లేఖ పంపిన అధికారి హోదా వెనుక కారణాలపై కోల్ ఇండియా యాజమాన్యం నుంచి అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది.

**.మంత్రిత్వ శాఖ నిర్ణయంపై ఉత్కంఠ**

జేబీసీసీఐ--12 ఏర్పాటు ద్వారా బొగ్గు పరిశ్రమలో 12వ వేతన ఒప్పందం, వేతన సవరణలు, సేవా నిబంధనలు, ఇతర ఉద్యోగుల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య సంస్థాగత చర్చలు జరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల సెక్షన్ 14 నుంచి మినహాయింపు కోరుతూ కోల్ ఇండియా పంపిన లేఖపై బొగ్గు మంత్రిత్వ శాఖ తీసుకునే నిర్ణయం కీలకంగా మారింది. మినహాయింపుపై స్పష్టత వచ్చిన తర్వాతే జేబీసీసీఐ--12 ఏర్పాటు, తదుపరి చర్చల ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శకాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. దీంతో కేంద్ర కార్మిక సంఘాలు, బొగ్గు కార్మికులు మంత్రిత్వ శాఖ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.

## అభ్యాస గురుకులం లో విద్యార్థులకు నేత్ర, దంత, స్పీచ్ థెరపీ పరీక్షలు

**సోన్, అక్టోబర్ 3(ప్రజా జ్యోతి):** సోన్ మండల కేంద్రంలోని అభ్యాస గురుకులం పాఠశాలలో పిల్లలకు కంటి పరీక్షలను నేత్ర వైద్యులు కృష్ణంరాజు,దంత వైద్యులు వెంకటరమణ,జయ శ్రీలు దంత పరీక్షలు మరియు స్పీచ్ థెరపీ స్క్రీన్ క్యాంపుని డాక్టర్ సతీష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పిల్లలకు టీవీ, మొబైల్ ఎక్కువ చూడ కూడదు అని, జంక్ ఫుడ్, చాక్లెట్స్, స్వీట్స్ ఎక్కువ




తినకూడదుఅని , డీజే ల దగ్గర, మరియు భారీ శబ్దాలకు దూరంగా ఉండాలని డాక్టర్స్ పిల్లలకు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ




కార్యక్రమంలో డాక్టర్స్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డిబేట్, వ్యాసరచన పోటీల్లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన కిష్టాపూర్ విద్యార్థులు

నగదు బహుమతి అందుకున్న విద్యార్థులు




**జన్నారం,అక్టోబర్3(ప్రజాజ్యోతి)**వారధి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ మరియు రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో గత నెలలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన మరియు డిబేట్ పోటీల్లో కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసే పదవి విరమణ పొందిన మోహన్ కందా ఐఏఎస్, ఫౌండర్ చైర్మన్ మరియు డైరెక్టర్ అపర్ణ రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ జిల్లా పరిషత్ మోడల్ స్కూల్స్ మరియు ఇతర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆంగ్లంపై పట్టు సాధించి అంతర్జాతీయ స్థాయిలో కమ్యూనికేషన్ స్కిల్స్ పైన విద్యార్థులను ప్రగతి సాధించాలని సంకల్పంతో ఏటా నిర్వహిస్తున్న వ్యాసరచన మరియు డిబేట్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు కొత్తపెల్లి త్రివేధ, మెండే నందిని, 9 వ తరగతికి చెందిన సిలివేరి స్నాగ్నశ్రీ లు నిజమైన అభివృద్ధికి కేవలం ప్రభుత్వ చర్యలు మాత్రమే కాకుండా పౌరుల చురుకైన భాగస్వామ్యం కూడా అవసరం అనే అంశంపై జరిగిన డిబేట్ పోటీలో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానాన్ని సాధించి రూపాయలు 27 వేలు నగదు బహుమతి మరియు ప్రశంస పత్రాలు అందుకున్నారు. అలాగే నాణ్యమైన విద్య అనేది ఐక్యరాజ్యసమితి యొక్క అనేక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి పునాది వంటిది అనే అంశంపై జరిగిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో పదవ తరగతి విద్యార్థినిలు ఆకుల అనన్య, చెట్టుపల్లి మోక్ష శ్రీ, ధనాలకోట లాస్య లు రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించి రూపాయలు ఇరవై ఏడు వేల నగదు బహుమతితో పాటు ప్రశంస పత్రాలను అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ మరియు తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, గైడ్ టీచర్లు దాముఖ కమలాకర్,ఎదులపురం గోవర్ధన చారి, ప్రకాష్ బానోత్, విద్యార్థినులను మరియు ఉపాధ్యాయ బృందాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పి. చంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా రాజన్న గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, మండల విద్యాధికారి బి. రాజేందర్, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ మంగ అభినందనలు తెలిపారు.వారధి ఫౌండేషన్ పోటీలో రాష్ట్ర స్థాయిలో వరుసగా 4 సంవత్సరాల నుండి గెలుపొందడం అభిందనీయమని ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న తెలిపారు.

# రిటైర్డ్ సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలి

12వ వేజ్ బోర్డు ఒప్పందంలో ప్రతిపాదించాలి.. సొంత ఇళ్లు లేని వారికి స్థలాలు కేటాయించాలి.

ఆరోగ్య పథకం పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలి.



**మందమర్రి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** రిటైర్డ్ సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్‌ను రూ.10 వేలకు తగ్గకుండా పెంచాలని మందమర్రి డివిజన్ సింగరేణి రిటైర్ కార్మికుల అసోసియేషన్ అధ్యక్షుడు వాసాల శంకర్, కార్యదర్శి నెల్లి వీరయ్య డిమాండ్ చేశారు. ప్రస్తుతం అతి తక్కువ పెన్షన్‌తో జీవనం సాగిస్తున్న రిటైర్డ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం, యూనియన్ నాయకులు పట్టించుకోవాలని కోరారు. శనివారం మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం రూ.350 నుంచి రూ.1,000లోపు పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ కార్మికులు సుమారు 20 వేల మంది ఉన్నారని తెలిపారు. నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఇంత తక్కువ పెన్షన్‌తో వృద్ధ కార్మికులు కుటుంబాలను నెట్టుకురావడం కష్టంగా మారిందన్నారు. రాబోయే 12వ వేజ్ బోర్డు ఒప్పందంలో కనీస పెన్షన్ పెంపు అంశాన్ని యూనియన్ నాయకులు ప్రతిపాదించి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం కూడా ప్రత్యేక చొరవ చూపి రిటైర్డ్ కార్మికులకు చేయూత పెన్షన్ అందించాలని విజ్ఞప్తి చేశారు.సొంత ఇళ్లు లేని రిటైర్డ్ కార్మికులను గుర్తించి, సింగరేణి ఖాళీ స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించాలని కోరారు. వీలుకాని పక్షంలో ఒక్కో కుటుంబానికి 250 గజాల వరకు స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రిటైర్డ్ కార్మికులకు అందిస్తున్న ఆరోగ్య కార్డు పరిమితిని ప్రస్తుత రూ.8 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. వయోభారంతో అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులు భారంగా మారుతున్నాయని, ఆరోగ్య భద్రతకు పరిమితి పెంపు అవసరమని పేర్కొన్నారు.సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి ఆసం కొమురయ్య, సంయుక్త కార్యదర్శి పోల్ సంపత్, ఉపాధ్యక్షులు జక్కం రాజన్న, రాజేష్, నాయకులు ఎం.డి. ఖలీల్, సీహెచ్. గట్టయ్య, వీరయ్య, దాసరి ఎల్లారం, ఏ. మదనయ్య, ఎం. రాజలింగు, మల్లేశం, రామారావు, జి. భూమయ్య, ఎం. వీరస్వామి పి. రాజేశం, జె. రవి తదితరులు పాల్గొన్నారు.

## జోడేఘాట్‌లో పకడ్బందీ ఏర్పాట్లు

ఈ నెల 26న కొమురం భీం 86వ వర్ధంతి

అధికారులతో కలెక్టర్ హరిత, ఐటీడీఏ పీఓ మకరందు సమీక్ష



**ఆసిఫాబాద్ అక్టోబరు 3 ప్రజా జ్యోతి** కొమురం భీం 86వ వర్ధంతి కార్యక్రమాన్ని ఈ నెల 26న జోడేఘాట్‌లో ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత, ఐటీడీఏ పీఓ మంద మకరందు అధికారులను ఆదేశించారు. శనివారం జోడేఘాట్‌లో వివిధ శాఖల అధికారుల తో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గిరిజనులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్యం, రవాణా, పార్కింగ్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైన చోట తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. రహదారుల నిర్వహణ, సూచిక బోర్డులు, సమాచార కేంద్రాలు, సహాయక సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు.కొమురం భీం జీవితం, ఆదివాసీల హక్కుల కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా కొమురం భీం మనవడు సోనేరావు, గిరిజన సంఘాల నాయకులు పలు సూచన లు చేశారు. శాఖల వారీగా అప్పగించిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహిస్తూ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులు ఆదేశించారు.

## గూడెం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం



**దండేపల్లి అక్టోబర్ 03(ప్రజాజ్యోతి)**గూడెం రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి ఏడీఏ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఓ శ్రీకాంత్‌తో పాటు గూడెం క్లస్టర్‌కు నూతనంగా ఏఈవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రవణ్‌ను కన్నెపల్లి గ్రామ సర్పంచ్ చుంచు నాగేష్, ఉప సర్పంచ్ ముత్తె శంకరయ్య, గూడెం మాజీ ఎంపీటీసీ తోట మోహన్ తో పాటు గూడెం, కన్నెపల్లి గ్రామ ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు.అనంతరం ఏడీఏ కృష్ణ రైతులతో కలిసి మాట్లాడి వారి సమస్యలు, వ్యవసాయానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అందుబాటులో ఉన్న వ్యవసాయ పథకాలు, సాగులో తీసుకో వాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ కాలనీ వాటర్ ట్యాంక్ ఏరియా

**వేద పండితుల ఆద్వర్యం లో పోచమ్మ దేవాలయంలో ఘనంగా శాంతి హోమం**



**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీ వాటర్ ట్యాంక్ ఏరియాలోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం 41వ మండల కాలం వేడుకల్లో భాగంగా శనివారం శాంతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు, కార్పొరేటర్ బండారి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అర్కాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాంతి హోమం, అమ్మవారి రుద్రాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేద పండితులు బుడి అనుదీప్ శర్మ, సుబ్బ అభిషేక్ శర్మల ఆధ్వర్యంలో గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం కలశాల పూజ, నవగ్రహ పూజ, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లోకకల్యాణార్థం శాంతి హోమం నిర్వహించారు. శ్రీరాంపూర్ కాలనీ, వాటర్ ట్యాంక్ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి వివిధ రకాల ప్రసాదాలను సమర్పించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రాసమల్ల దేవేందర్, ఉపాధ్యక్షుడు గద్దల మధుకర్, కమిటీ సభ్యులు బోడ రాజేష్, అశోక్, గుమ్మడి తిరుపతి, జవాడి సాంబయ్య, మంద సురేష్, వీరయ్య, మొగిళి తిరుపతి, సామ రఘుపతి, పోగుల భీమయ్య, పాలగాని సురేష్, అల్లోజు రమేష్, కుమదారపు సురేష్, పోతునూరి శివప్రసాద్, మహేందర్, రణదీప్, లక్కెపరం రవి, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుకగా పనిచేస్తా



**మందమర్రి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ కార్యదర్శిగా తనకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా, అణగారిన వర్గాల కోసం పనిచేసే అవకాశంగా భావిస్తున్నానని సోమారపు సామెల్ అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్, ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, మందమర్రి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అణగారిన వర్గాల సమస్యలను తెలుసుకుని, వారి హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకునే వ్యక్తిగా అందుబాటులో ఉంటూ, పార్టీ అప్పగించిన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తానని తెలిపారు."నాకు దక్కింది పదవి కాదు.. ప్రజల కోసం పనిచేసే బాధ్యత. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా ముందున్న లక్ష్యం" అని సామెల్ పేర్కొన్నారు.

# అటవీశాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాలు




పాల్గొన్న శాతవాహన అధ్యాపకులు,విద్యార్థులు



**జన్నారం,అక్టోబర్3(ప్రజాజ్యోతి)**జన్నారం అటవీశాఖ డివిజనల్ అధికారి రామ్మోహన్ ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాలు కొనసాగుతున్నాయి. వన్యప్రాణి వారోత్సవాల భాగంగా రెండవ రోజు శనివారం రోజు జన్నారం డివిజన్ కవ్వాల్ టైగర్ రిజర్వు పరిధిలోని ఇందనపల్లి రేంజ్ భర్తనపేట సెక్షన్ నర్లాపూర్ ప్రాంతంలో నిర్వహించిన ప్రకృతి నడక కార్యక్రమంలో కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కి చెందిన 30 మంది ఎమ్మెస్సీ విద్యార్థులు, ఐదుగురు అధ్యాపకులు పాల్గొన్నారు. గేట్ నెంబర్ 5 నుండి నర్లాపూర్ లోని మైసమ్మ కుంట వరకు ప్రకృతి నడక నిర్వహించారు.ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలోని వివిధ రకాల భూభాగ స్వరూపాలు, వృక్ష జాతులు మరియు సహజ వృక్ష సంపదను పరిశీలించారు. అటవీ ప్రాంతంలో సంచరించే వివిధ వన్యప్రాణుల పాదముద్రలుమల విసర్జన తదితర ఆనవాళ్లను పరిశీలించి వన్యప్రాణుల ఉనికి, సంచారం మరియు ఆవాస పరిస్థితులపై అవగాహన పొందారు. అదేవిధంగా పక్షుల పరిశీలన కార్యక్రమంలో వివిధ రకాల పక్షి జాతులను ప్రత్యక్షంగా వీక్షించి వాటి ఆవాసాలు, పర్యావరణ వ్యవస్థలో వాటి ప్రాధాన్యత గురించి తెలుసుకున్నారు. ఈ ప్రకృతి నడక ద్వారా విద్యార్థులు అటవీ పర్యావరణ వ్యవస్థ, వృక్షజాలం, వన్యప్రాణులు మరియు జీవ వైవిధ్య పరిరక్షణపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ఎం. రామ్ మోహన్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.కె. బాబా ఖాదర్ వలీ, సెక్షన్ ఆఫీసర్ ఎ. హన్మంత్ రావు, బీట్ ఆఫీసర్లు టి. పోచయ్య, సయ్యద్ తన్వీర్ బాషా, ఎం. భాస్కర్ మరియు టీపీ మహేష్ విద్యార్థులకు అటవీ నిర్వహణ, రక్షణ చర్యలు మరియు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు.

# జన్నారం పోలీసుల ఆధ్వర్యంలో నాకాబంది



**జన్నారం,అక్టోబర్3(ప్రజాజ్యోతి)**రామగుండం కమిషనరేట్ ఆదేశాల మేరకు జన్నారం ఎస్సై గుర్రపు ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో శనివారం రోజున నాకాబంది కార్యక్రమం నిర్వహించారు. నాకాబందీ కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారిపై వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు సరైన నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని, నంబర్ ప్లేట్ ను వంచడం, మార్చడం లేదా నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, చెల్లుబాటయ్యే ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎవరైనా అనుమానస్పదంగా గాని, అనుమానాస్పద వాహనాలు కనబడిన గాని పోలీసులకు సమాచారం అందించాలని. నేరాల నియంత్రణే లక్ష్యంగా, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే ధ్యేయంగా రామగుండం కమిషనరేట్ ఆధ్వర్యంలో నాకాబంది కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

# పాదయాత్రకు అడుగడుగునా సంఘీభావం

**పాదయాత్రకు రెబ్బేన ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు**



**ఆసిఫాబాద్ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి** బంబర నుంచి హైదరాబాద్ వరకు సాగుతున్న కాంగ్రెస్ యువకుల మహా పాదయాత్రకు రెబ్బెనలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబర గ్రామపంచాయతీ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ యువకులు పాదయాత్ర చేపట్టారు. శనివారం పాదయాత్ర రెబ్బెన మండల ప్రారంభానికి చేరుకోగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వనమాల మురళి, మాజీ ఉపసర్పంచ్ మడ్డి శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యుడు పోరశురాం పాదయాత్రికులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాదయాత్రికులను కలిసి వారి ప్రయాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ వరకు చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ నాయకులు అభినందనలు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పాదయాత్ర సాగాలని వారు పేర్కొన్నారు. పాదయాత్రలో పాల్గొంటున్న యువకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రయాణం సాఫీగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రికులతో కలిసి కొంతదూరం నడిచారు.

# సీఎంపీఎఫ్ఓ పెట్టుబడుల వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు అంశం

**రూ.727.67 కోట్ల నష్టంపై జార్ఖండ్ హైకోర్టు తీవ్ర ఆందోళన**

**సీబీఐ నుంచి అఫిడవిట్ కోరిన కోర్టు**

**విచారణ అక్టోబర్ 8, 2026కి వాయిదా**

**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) నిధులను డీహెచ్ఎఫ్ఎల్‌లో పెట్టుబడి పెట్టిన వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ పెట్టుబడుల వల్ల భారీగా నష్టం వాటిల్లిందంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ చేపట్టిన జార్ఖండ్ హైకోర్టు 2026 సెప్టెంబర్ 10న కీలక వ్యాఖ్యలు చేసింది. నష్టానికి బాధ్యులైన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకున్నారా? ఎఫ్ఐఆర్ నమోదు చేశారా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు సీబీఐ నుంచి అఫిడవిట్లు కోరింది. పిటిషనర్ల వాదన ప్రకారం సీఎంపీఎఫ్ఓకు చెందిన సుమారు రూ.1,300 కోట్లను డీహెచ్ఎఫ్ఎల్‌లో పెట్టుబడి పెట్టారు. నిధులను ఉపసంహరించుకోవాలని నిపుణులు, ఫండ్ మేనేజర్లు సూచించినప్పటికీ దాదాపు ఆరు నెలల పాటు చర్యలు తీసుకోకపోవడంతో భారీ నష్టం సంభవించిందని వారు ఆరోపించారు. కోర్టు ఉత్తర్వుల్లో రూ.727.67 కోట్ల నష్టం ప్రస్తావన వచ్చింది. అయితే సీఎంపీఎఫ్ఓ తరపున ఈ నష్టం మొత్తం ఖచ్చితమైనది కాదని, కొంత తక్కువగా ఉండవచ్చని అభ్యంతరం వ్యక్తం చేసినట్లు కూడా ఉత్తర్వుల్లో నమోదైంది. కాగా, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు సంబంధించిన అధికారుల నుంచి సమర్పించిన అఫిడవిట్‌లో డీహెచ్ఎఫ్ఎల్ వ్యవహారంపై విచారణ కొనసాగుతోందని, అంతర్గత విజిలెన్స్ విచారణ కూడా జరుగుతోందని పేర్కొన్నారు. మాజీ సీఎంపీఎఫ్ఓ కమిషనర్ అనిమేష్ భారతి పై 2024 మే 17న ప్రధాన శిక్షకు సంబంధించిన ఛార్జ్‌షీట్/మెమో జారీ చేసినట్లు కోర్టు ఉత్తర్వుల్లో ప్రస్తావించింది. అయితే శాఖాపరమైన, విజిలెన్స్ విచారణలు పూర్తికాకముందే ఈ వ్యవహారం కేవలం వాణిజ్యపరమైన నష్టమని, సీఎంపీఎఫ్ఓ అధికారులపై క్రిమినల్ కుట్ర లేదా నమ్మకద్రోహం వంటి అంశాలు లేవని పేర్కొనడంపై హైకోర్టు తీవ్రంగా ప్రశ్నించింది. విచారణ పూర్తికాకముందే ఒక అధికారిని దాదాపు బాధ్యత నుంచి విముక్తి చేసే విధంగా అఫిడవిట్‌లో పేర్కొనడం ఎలా సాధ్యమని కోర్టు ప్రశ్నించింది. ప్రజల సామాజిక భద్రతకు సంబంధించిన భారీ మొత్తంలో నిధులు నష్టపోయిన సందర్భంలో సంబంధిత అధికారుల చర్యలు, నిర్లక్ష్యం, పెట్టుబడి నిర్ణయాలపై బాధ్యతను నిర్ధారించాల్సిన అవసరం ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. క్రిమినల్ చర్యలు లేదా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలా వద్దా అనే నిర్ణయం అధికారుల విచక్షణలో ఉన్నప్పటికీ, ఆ విచక్షణను ఏ విధంగానైనా నిర్బంధం లేకుండా లేదా కారణం లేకుండా వినియోగించలేరని కోర్టు వ్యాఖ్యానించింది. ఇదిలా ఉండగా, భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌కు సంబంధించిన అధికారిక నివేదికలో సీఎంపీఎఫ్ఓ డీహెచ్ఎఫ్ఎల్‌లో రూ.1,390.25 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు పేర్కొంది. డీహెచ్ఎఫ్ఎల్‌కు సంబంధించిన దివాలా పరిష్కార ప్రక్రియ అనంతరం 2021 సెప్టెంబర్‌లో రూ.662.58 కోట్లు తిరిగి వచ్చినట్లు, దాంతో రూ.727.27 కోట్ల పెట్టుబడి నష్టం ఏర్పడినట్లు ఆ నివేదికలో వివరించారు . ఈ వ్యవహారంలో క్రిమినల్ చర్యలు లేదా ఎఫ్ఐఆర్ నమోదు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా? ఉంటే ఇప్పటి వరకు తీసుకున్న చర్యలేమిటి? అనే అంశాలపై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ, ఫైనాన్షియల్ అడ్వైజర్‌ల నుంచి




వివరాలు కోరిన హైకోర్టు, ఆరోపణల తీవ్రత దృష్ట్యా సీబీఐ నుంచి కూడా అఫిడవిట్ కోరింది. సీబీఐకి నోటీసు జారీ చేసి 2026 సెప్టెంబర్ 30లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 8, 2026కి వాయిదా వేసింది. సీఎంపీఎఫ్ఓ నిధులు బొగ్గు కార్మికులు, ఉద్యోగులు, పెన్షనర్ల భవిష్యత్ సామాజిక భద్రతకు సంబంధించిన కీలకమైన నిధులు కావడంతో ఈ వ్యవహారంపై పూర్తి పారదర్శకత అవసరమని కోల్ పెన్షనర్లు అభిప్రాయ పడుతున్నారు . పెట్టుబడి నిర్ణయాలు ఏ నిబంధనల ప్రకారం తీసుకున్నారు? నిధులను ఉపసంహరించు కోవాలని నిపుణులు సూచించినప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదు? పెట్టుబడి నష్టానికి వాస్తవ కారణాలేమిటి? బాధ్యత ఎవరిది? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

# శ్రీరాంపూర్ ఏరియాలో వార్షిక ఉత్పత్తి లక్ష్య నిర్ధారణ కోసం యాజమాన్యం ఏర్పాటు చేసిన కమిటీ పర్యటన

**సోమవారం ఏరియాలో పర్యటన నేపథ్యంలో ఏరియాలో సన్నాహక సమీక్షా సమావేశం**

**2027-28 ఉత్పత్తి లక్ష్య సాధనకు పక్కా ప్రణాళిక శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**

**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** ప్రతి ఆర్థిక సంవత్సరానికి ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు సింగరేణి సంస్థ కృషి చేస్తోందని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల ఉత్పత్తి సామర్థ్యాన్ని అంచనా వేసి, దానికి అనుగుణంగా వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. 2027-28 ఆర్థిక సంవత్సరానికి శ్రీరాంపూర్ ఏరియా వార్షిక ఉత్పత్తి లక్ష్య నిర్ధారణ కోసం యాజమాన్యం ఏర్పాటు చేసిన కమిటీ సోమవారం ఏరియాలో పర్యటించనున్న నేపథ్యంలో శనివారం జీఎం మునిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని గనుల ఏజెంట్లు, ప్రాజెక్టు అధికారులు, మేనేజర్లు, సర్వే అధికారులు, ప్రాజెక్టు ఇంజనీర్లు, గ్రూప్ ఇంజనీర్లు, ఇతర అధికారులతో సమావేశమైన జీఎం.. కమిటీకి గనుల వారీగా సమర్పించాల్సిన వివరాలపై దిశానిర్దేశం చేశారు. ముందుగా అన్ని గనుల మేనేజర్ల నుంచి ప్రస్తుతం కొనసాగుతున్న పనిప్రదేశాలు, కొత్తగా సిద్ధం చేయాల్సిన వర్కింగ్ ప్లేసెస్ ప్రణాళికలను పరిశీలించారు. భవిష్యత్‌లో నిర్దేశించనున్న ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా అవసరమైన యంత్రాలు, పనిముట్లు, ఇతర వనరుల వివరాలను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ నెలలో శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్పత్తి పరంగా



సంతృప్తికరమైన ఫలితాలు నమోదయ్యాయని జీఎం తెలిపారు. ఓవర్‌బర్డెన్ తొలగింపు, డిస్పాచ్, బొగ్గు ఉత్పత్తి తదితర అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచామని పేర్కొన్నారు. రానున్న ఆరు నెలల్లో శ్రీరాంపూర్ ఏరియా నూటికి నూరు శాతం నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేలా అధికారులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. 2027-28 ఆర్థిక సంవత్సరంలోనూ మెరుగైన ఫలితాలు సాధించేలా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సార్పీ ఓసీ ప్రాజెక్టు అధికారి సీహెచ్. వెంకటేశ్వర్లు, ఐకే ఓసీ ప్రాజెక్టు అధికారి ఏ.వీ. రెడ్డి, ఆర్కే గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, ఎస్సార్పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, ఏరియా ఇంజనీర్ సురేష్‌తో పాటు అన్ని గనుల మేనేజర్లు, ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దండేపల్లిలో ఎంఎస్ఎఫ్ మండల కమిటీ ఏర్పాటు



దండేపల్లి, అక్టోబర్ 03(ప్రజాజ్యోతి)మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎంఎస్ఎఫ్ కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జీలు మల్యాల శ్రీనివాస్, తాగరపు సత్యం, అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జిల్లపెల్లి వినయ్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్లుగా వేల్పుల రాజకుమార్, జిల్లపెల్లి వైష్ణవి, కో-కన్వీనర్లుగా జిల్లపెల్లి కీర్తికుమార్, దుమాళ్ల వంశీ, కొల్లూరి అభినవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## క్రీడా సెలక్షన్స్‌లో మంచిర్యాల బాక్సర్ల సత్తా

**ఆల్ ఇండియా యూనివర్సిటీ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌కు రక్షిత్, సంస్కృతి అర్హత**





మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ లో శనివారం నిర్వహించిన బాక్సింగ్ సెలక్షన్స్‌లో మంచిర్యాల లోని ఖేలో ఇండియా బాక్సింగ్ సెంటర్‌కు చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. రెండు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఆల్ ఇండియా యూనివర్సిటీ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్--2026కు అర్హత సాధించారు. ఖేలో ఇండియా బాక్సింగ్ సెంటర్‌కు చెందిన ఏ. రక్షిత్ 50--55 కిలోల విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచి ఆల్ ఇండియా యూనివర్సిటీ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్--2026కు అర్హత సాధించాడు. అదేవిధంగా సంస్కృతి 54--57 కిలోల విభాగంలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి యూనివర్సిటీ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా యువజన, క్రీడల అధికారి జి. హనుమంత రెడ్డి క్రీడాకారులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాక్సింగ్ కోచ్ చిలువేరు రాజేష్ మాట్లాడుతూ, క్రీడాకారుల విజయానికి నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలే కారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి విజయాలు సాధించేలా క్రీడాకారులను తీర్చిదిద్దుతామని తెలిపారు.

# గడియారం ఐశ్వర్యకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు

**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2న హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాలకు చెందిన గడియారం ఐశ్వర్య ప్రతిభను చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ప్రస్తుత వ్యవసాయ విధానంలో రైతులు విత్తన దశ నుంచి మార్కెటింగ్ వరకు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయాల్సిన విధానం, రైతులను ప్రోత్సహించాల్సిన అవసరంపై ఐశ్వర్య మాట్లాడారు. ఆమె చేసిన ప్రసంగాన్ని అభినందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఐశ్వర్యను ఘనంగా సన్మానించి రూ.10 వేల ప్రైజ్‌మనీ అందజేశారు. ఐశ్వర్య ప్రస్తుతం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కోర్సులో నాలుగో సంవత్సరం చదువుతున్నారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం పల్లవి శ్రీహరి మాట్లాడుతూ, తమ తమ్ముడు గడియారం బాలాజీ ఉదయ కుమార్తె



ఐశ్వర్యను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సన్మానించడం తమ కుటుంబ సభ్యులందరికీ ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఐశ్వర్య భవిష్యత్తులో ఉన్నతంగా చదువుకొని రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు సేవలు అందించాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ గడియారం కుటుంబానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆశీర్వదిస్తూ ఐశ్వర్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# పెండింగ్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు





జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** పెండింగ్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, ఉపతహసిల్దార్లు, మండల సర్వేయర్లతో రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలు, పెండింగ్ దరఖాస్తులు, భూ సమస్యల పరిష్కారం, భూ రీ-సర్వే ప్రక్రియ, భూ భారతి దరఖాస్తులపై సమీక్ష సమావేశంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా వచ్చిన పెండింగ్ దరఖాస్తులను మండల, ఆర్.డి.ఓ., మున్సిపల్ కార్పోరేషన్ తదితర స్థాయిలలో పరిశీలించి, జిల్లా స్థాయిలో పరిష్కరించవలసిన అంశాలను వేగంగా క్లియర్ చేయాలని, మీ సేవా పోర్టల్‌లో భూ సంబంధిత డాక్యుమెంట్ల అప్‌డేషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలోని 81 గ్రామాలలో నిర్వహిస్తున్న రీ-సర్వే ప్రక్రియను ప్రామాణిక నిర్వహణ విధానం ప్రకారం కొనసాగించాలని, రీ-సర్వేకు సంబంధించిన సర్వే రికార్డులు, మ్యాపులు, టిపన్‌లు, షెడ్యూల్, సమావేశాల మినిట్స్, ప్రొసీడింగ్స్ తదితర రికార్డులను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని మండలాల తహసిల్దార్లు, సర్వేయర్లు నిర్దేశిత ఎస్.ఓ.పి.ను తప్పని సరిగా పాటించాలని, రోవర్, గ్రౌండ్ కంట్రోల్ పాయింట్ల ఆధారంగా సర్వేను శాస్త్రీయంగా నిర్వహించాలని సూచించారు. ఫారం-9, ఫారం-10 నోటీసులు, సరిహద్దుల నిర్ధారణ, భూ సర్వే తదితర ప్రక్రియలను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పిస్తూ, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యక్రమాన్ని పహణీలు, భూ యాజమాన్య పత్రాలు, ఈ-ల్యాండ్ డాక్యుమెంట్ల సహకారంతో నిర్వహించాలని సూచించారు. గ్రౌండ్ ట్రూతింగ్‌లో గుర్తించిన సమస్యలను సంబంధిత తహసిల్దార్ స్థాయిలో పరిష్కరించి, ఫామ్ ద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాలు, అప్పీళ్లను నిబంధనల ప్రకారం స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. రీ-సర్వేలో అభ్యంతరాల పరిష్కారం, ఫీల్డ్ వాలిడేషన్, సర్వే నిర్ధారణ తదితర అంశాలను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని తెలిపారు. నోటిఫై చేసిన గ్రామాల జాబితా, సర్వే బృందాల ఉత్తర్వులు, సంప్రదింపు నంబర్లు, రోజువారీ లక్ష్యాలు, అవసరమైన పరికరాలు, ప్రభుత్వ భూములు/భూ రికార్డులు, తాజా పహణీలు, సంబంధిత ఫారాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సాదాబైనామా పెండెన్సీపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలు, అందిన దరఖాస్తుల సంఖ్య తదితర వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా రైతుల వివరాలు, భూమి వివరాలు, దరఖాస్తుల స్థితిగతులతో కూడిన అబ్స్ట్రాక్ట్‌ను సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాలోని 22-ఏ కు సంబంధించిన సమస్యలపై జిల్లా స్థాయిలో పరిష్కరించిన అంశాలు, పెండింగ్‌లో ఉన్న అంశాలు, వాటి ప్రస్తుత స్థితిగతులతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని సూచించారు. 2025 కు ముందు, 2025 తర్వాత నమోదైన కేసుల వివరాలను వేర్వేరుగా పరిశీలించి, వ్యవసాయ భూముల విస్తీర్ణం, రహదారులు, భవనాలు, నిర్మాణాలు తదితర అంశాలకు సంబంధించిన వివరాలను సరిపోల్చి సమగ్ర నివేదిక రూపొందించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను నియోజకవర్గాల వారీగా గుర్తించి, వాటి పరిష్కార స్థితి, పెండింగ్‌కు గల కారణాలను నమోదు చేయాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను క్రమబద్ధంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూ సరిహద్దు వివాదాలను మండలాల వారీగా గుర్తించి, ప్రస్తుతం ఉన్న కేసులు, కోర్టు కేసులు, ముఖ్యమైన/ప్రాధాన్యత కలిగిన కేసుల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వివాదాల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సాగు భూముల్లో మొక్కలు నాటితే ఊరుకోము

## ఆదివాసీ రైతులపై అటవీ శాఖ దౌర్జన్యాలు ఆపాలి

## తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు భాగాల రాజన్న







**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** ఆదివాసీల సాగు భూముల్లో అటవీ శాఖ అధికారులు ప్లాంటేషన్ ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు భాగాల రాజన్న హెచ్చరించారు. శనివారం నెన్నెల మండలం కోనంపేట గ్రామంలో ఆదివాసీ రైతులు సాగు చేస్తున్న పోడు వ్యవసాయ భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భాగాల రాజన్న మాట్లాడుతూ, కోనంపేట గ్రామంలోని ఆదివాసీ రైతులు ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే ప్రతి సంవత్సరం వారు సాగు చేసిన పంటలను అటవీ శాఖ అధికారులు పశువులతో మేపించడం, పంటలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం అదే భూములను ఎలాగైనా స్వాధీనం చేసుకునేందుకు ప్లాంటేషన్ ఏర్పాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలు తమ సాగు భూములను వదిలి, మరోచోట ప్లాంటేషన్ ఏర్పాటు చేసుకోవాలని అధికారులను కోరినా పట్టించుకోకుండా భయభ్రాంతులకు గురిచేస్తూ మొక్కలు నాటుతున్నారని అన్నారు. అటవీ హక్కుల చట్టం--2006 ప్రకారం కోనంపేట ఆదివాసీలకు అటవీ హక్కుల గ్రామ కమిటీ ఏర్పాటు చేయకపోవడంతో అర్హత ఉన్నప్పటికీ వారి సాగు భూములను సర్వే చేయలేదని తెలిపారు. దీంతో ఒక్క ఆదివాసీ రైతుకు కూడా హక్కు పత్రాలు రాలేదని తెలిపారు . ఆదివాసీల పోరాటాల ఫలితంగా గత సంవత్సరం అటవీ హక్కుల గ్రామ కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పటివరకు వారి సాగు భూములను సర్వే చేయకపోవడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివాసీల భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతోనే సర్వే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం లేదని ఆరోపించారు. అటవీ శాఖ అధికారులు ఆదివాసీల సాగు భూముల్లో ప్లాంటేషన్ ఏర్పాటు చేసే ఆలోచనను విరమించుకోవాలని భాగాల రాజన్న డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ఆదివాసులకు వారి హక్కులను గుర్తించి పట్టాలు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, అటవీ శాఖ అధికారుల చర్యలపై కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు బాధితుల పక్షాన స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. కోనంపేట ఆదివాసీల సాగు భూముల్లో అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటే ప్రయత్నం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి భోగారపు మల్లేష్, మండల ఉపాధ్యక్షులు జంపము లచ్చన్న, జంబి లక్ష్మయ్య, బండి బాపు, మంగిరి మాధవి, ధర్మయ్య, లక్ష్మి, మారక్క, వనిత, శంకర్‌తో పాటు పలువురు ఆదివాసీలు పాల్గొన్నారు.

# బతుకమ్మ.. ప్రకృతి.. నీరు.. మన బతుకు..!

### ప్రకృతిని, చెరువులను కాపాడుకోవడమే మన సంస్కృతిని కాపాడుకోవడం

### హైకోర్టు న్యాయవాది, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పేరం అలేఖ్య

**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** బతుకమ్మ అంటే కేవలం పూల పండుగ మాత్రమే కాదని, అది ప్రకృతిని పూజించే, నీటిని గౌరవించే, మనిషికి భూమికి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసే గొప్ప పండుగ అని హైకోర్టు న్యాయవాది, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పేరం అలేఖ్య అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతి పరిరక్షణ, జల వనరుల ప్రాముఖ్యత, సమాజ ఐక్యత వంటి ఎన్నో గొప్ప సందేశాలను అందిస్తుందని తెలిపారు. బతుకమ్మను సాధారణంగా చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయడం వెనుక ప్రకృతితో మనకున్న విడదీయలేని అనుబంధం దాగి ఉందన్నారు. తంగేడు, గునుగు, బంతి, కట్ల పువ్వు వంటి వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించడం మన సంప్రదాయంలో భాగమని, వీటిలో కొన్ని పూలు ఔషధ గుణాలున్న మొక్కల నుంచి లభిస్తాయని వివరించారు. మన పూర్వీకులు ప్రకృతితో మమేకమై జీవిస్తూ, పండుగల ద్వారా ప్రకృతి ప్రాముఖ్యతను తరతరాలకు అందించారని తెలిపారు. అయితే పూలను నీటిలో వేయడం వల్ల నీటిలోని క్రిములన్నీ నశించి నీరు శుభ్రపడుతుందనే భావనకు శాస్త్రీయ ఆధారాలు అవసరమని, చెరువుల పరిశుభ్రత, నీటి నాణ్యతను కాపాడుకోవడంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని సూచించారు. బతుకమ్మ పూలు అడవులు, పొలాల గట్లు, చెరువు కట్టలు, ఇతర సహజ ప్రాంతాల నుంచి లభిస్తాయని, బతుకమ్మ పండుగ వచ్చిందంటే గ్రామాలు, పట్టణాలు రంగురంగుల పూలతో కళకళలాడుతాయని తెలిపారు. కానీ నేడు చెరువులు ఆక్రమణలకు గురవడం, అడవులు తగ్గిపోవడం, సహజ వాతావరణం దెబ్బతినడం, పూల మొక్కలు కనుమరుగవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. చెరువులు లేకపోతే బతుకమ్మను ఎక్కడ నిమజ్జనం చేస్తామని, పూల మొక్కలు లేకపోతే బతుకమ్మను ఎలా పేరుస్తామని ప్రశ్నించారు. చెరువులను, కుంటలను, అడవులను, పూల మొక్కలను కాపాడుకోవడం అంటే మన పండుగలను, సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకోవడమేనని స్పష్టం చేశారు. బతుకమ్మ మనకు ఐక్యత, ప్రకృతి పరిరక్షణ, మహిళల పాత్ర అనే మూడు ముఖ్యమైన సందేశాలను అందిస్తుందన్నారు. ఒక్క పువ్వుతో బతుకమ్మ అందంగా తయారుకాదని, వివిధ రకాల పూలు కలిసినప్పుడే బతుకమ్మకు అందం వస్తుందని, అదేవిధంగా ఒక్క చినుకుతో చెరువు నిండదని, వేల చినుకులు కలిసినప్పుడే చెరువు నిండుతుందని వివరించారు. మనుషులు కూడా పరస్పర సహకారంతో, ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే సమాజం బలంగా ఉంటుందని తెలిపారు. స్వచ్ఛమైన నీరు, గాలి ప్రతి ఒక్కరికీ అవసరమని, వాటిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ప్రకృతిని, నీటిని, సంప్రదాయాలను తరతరాలుగా ముందుకు తీసుకెళ్లడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, బతుకమ్మ పండుగ మహిళల సాంస్కృతిక వారసత్వానికి, ప్రకృతితో వారికున్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని , ఈసారి బతుకమ్మ పండుగ సందర్భంగా నిమజ్జనం చేసే చెరువులను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేరం అలేఖ్య విజ్ఞప్తి చేశారు. బతుకమ్మను నిమజ్జనం చేసే సమయంలో ఒక్క నిమిషం ఆగి, మన జీవితానికి ఆధారమైన నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేసుకోవాలని సూచించారు. “ఈ నీటిని, ఈ ప్రకృతిని కాపాడుకుంటాను” అని ప్రతి ఒక్కరూ మనసులో ప్రతిజ్ఞ చేసుకోవాలని పిలుపునిచ్చారు. పండుగల ఆనందంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే మన సంస్కృతిని



భావితరాలకు అందించగలమని తెలిపారు. “పూలు కలిస్తే బతుకమ్మ.. చినుకులు కలిస్తే చెరువు.. మనుషులు కలిస్తేనే మన బతుకు బాగవుతుంది” అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ప్రకృతిని, నీటి వనరులను కాపాడుకోవాలని హైకోర్టు న్యాయవాది, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పేరం అలేఖ్య కోరారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యం,రోడ్డు భద్రతపై రాజీ లేదు

**నిబంధనలను కఠినంగా అమలు చేయాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా రోడ్డు భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసులతో ఆయన సమీక్ష సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రహదారులపై భారీ వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు, కాషన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్న రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలతో పాటు ముఖ్యంగా విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీపీ స్పష్టం చేశారు. ఆటోలు, స్కూల్ వ్యాన్లు, బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకుండా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు, స్పీడ్ గవర్నర్లు, భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, నంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్ జంపింగ్ తదితర ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నిబంధనల అమలుతో పాటు వాహనదారులు, డ్రైవర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సీపీ సూచించారు. ప్రమాదాల నివారణలో సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హసన్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ అనిల్‌తో పాటు ట్రాఫిక్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## చెన్నూరులో 'సేవలో నా భాగస్వామ్యం' కార్యక్రమం

**వరదాచార్యుల విగ్రహం వద్ద శుభ్రతా కార్యక్రమం..**

**ఘనంగా నివాళులు**



**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 సంవత్సరాల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం చెన్నూరు పట్టణంలో 'సేవలో నా భాగస్వామ్యం' కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అభినవ పోతన బిరుదాంకితులు వానమామలై వరదాచార్యుల విగ్రహం వద్ద పేరుకుపోయిన చెత్తను బీజేపీ నాయకులు, కార్యకర్తలు తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం వరదాచార్యుల విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలతో అలంకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి బీజేపీ కార్యకర్త ఏదో ఒక సేవా కార్యక్రమంలో భాగస్వామి కావాలని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతూ సేవా సంకల్పాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఏతం శివకృష్ణ, గర్రెపల్లి శాంత, వెంకట నరసయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కాగిత వెంకటేష్, పట్టణ నాయకులు ఆడప శ్రీనివాస్, ప్రసాద్, తగరం మధురాజ్, చటారి వెంకటేష్, చాకేటి శ్యాం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు వేలాదిగా తరలిరండి

**గోడపత్రాలను ఆవిష్కరించిన బీఎస్పీ నాయకులు**



**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యంగా నిర్వహించనున్న సంకల్ప సభకు బహుజనులు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి కాదాసి రవీందర్ పిలుపునిచ్చారు. మాన్యవర్ శ్రీ కాన్షీరాం వర్ధంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు సంబంధించిన గోడపత్రాలను శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ సమావేశ ప్రాంగణంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. మంచిర్యాల జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాదాసి రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీఎస్4, బామ్‌సెఫ్, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడైన మాన్యవర్ కాన్షీరాం ఆశయాలను కొనసాగిస్తూ బహుజన రాజ్యాధికార సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాన్షీరాం వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్‌లో నిర్వహించే సంకల్ప సభకు బహుజనులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి పెట్టం చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షుడు బండారి రాజుకుమార్‌తో పాటు పలువురు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా గుడుంబా విక్రయానికి యత్నం - పట్టుబడ్డ వృద్ధురాలు

**జన్నారం,అక్టోబర్3(ప్రజాజ్యోతి)**జన్నారం మండలం కేంద్రంలోని గాంధీనగర్ బోర్డు వద్ద జన్నారం ఎస్.ఐ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన తనిఖీల్లో భాగంగా ఓ ఆటోను ఆపి తనిఖీ చేస్తుండగా అందులో ఉన్న ఓ మహిళ నల్లటి బ్యాగ్ తో ఆటో దిగి పారిపోయేందుకు యత్నించింది. అనుమానం వచ్చి ఆమెను పట్టుకొని బ్యాగ్ తనిఖీ చేయగా అందులో నాలుగు 2 లీటర్ల బాటిళ్లలో మొత్తం 8 లీటర్ల గుడుంబా లభ్యమైందని ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ పట్టుబడిన మహిళను కవ్వాల్ గ్రామానికి చెందిన పబ్బతి బుచ్చవ్వ (60) గా గుర్తించామని,ఆమె గుర్తు తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు గుడుంబా కొనుగోలు చేసి, ఎలాంటి అనుమతి లేకుండా జన్నారం మండలం చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కువ ధరకు విక్రయించేందుకు వెళ్తున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు. 8 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.

## రేవంత్‌రెడ్డికి మద్దతుగా మహా పాదయాత్ర

**రెబ్బెనలో కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం**



**ఆసిఫాబాద్, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):** సీఎం రేవంత్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ వాంకిడి మండలం బంబర గ్రామం నుంచి హైదరాబాద్ వరకు యువకులు చేపట్టిన మహా పాదయాత్రకు రెబ్బెనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. శుక్రవారం రెబ్బెన మండల కేంద్రానికి చేరుకున్న పాదయాత్ర బృందానికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.బంబర నుంచి ప్రారంభమైన పాదయాత్రలో జాడి కిషోర్, కే.వసంత్, సీహెచ్.రాజేశ్వర్, ఆర్.రామారావు, ఎస్.వినోద్ పాల్గొంటున్నారు. రెబ్బెనలో కాంగ్రెస్ నాయకులు యాత్రికులను శాలువాలతో సన్మానించి, వారి పట్టుదల, ఉత్సాహాన్ని అభినందించారు. హైదరాబాద్ వరకు పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు జై జవాన్.. జై కిసాన్, బంబర నుంచి హైదరాబాద్ వరకు మహా పాదయాత్ర అంటూ నినాదాలు చేశారు. పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు చేతబూని పాదయాత్రికులతో కలిసి కొంతదూరం నడిచారు.ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతో పాటు తమ ఆకాంక్షను వ్యక్తం చేసేందుకు పాదయాత్ర చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వాంకిడి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నారాయణ, నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు జీవన్, ఉపాధ్యక్షుడు పెంటు, రెబ్బెనకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పది రోజులుగా బోర్ బంద్.. తాగునీటికి తిప్పలు

**18వ వార్డులో పనిచేయని పబ్లిక్ బోర్ మోటార్**

**నీటి కోసం ఇతర ప్రాంతాలకు పరుగులు**

**కొత్త మోటార్ ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 3 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. వార్డులోని పబ్లిక్ బోర్‌వెల్ మోటార్ గత పది రోజులుగా పనిచేయకపోవడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో తాగునీటితోపాటు ఇంటి అవసరాలకు నీటిని సమకూర్చుకునేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. బోర్ మోటార్ పనిచేయకపోవడంతో నీటి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని వార్డు వాసులు తెలిపారు.

**పదేళ్ల నాటి మోటార్**

వార్డులో ప్రజల అవసరాల కోసం సుమారు పదేళ్ల క్రితం పబ్లిక్ బోర్‌వెల్‌ను ఏర్పాటు చేసి మోటార్‌ను అమర్చారు. అప్పటి నుంచి మోటార్ తరచూ మరమ్మతులకు గురవుతోందని స్థానికులు పేర్కొన్నారు. చిన్నపాటి సమస్యలు వచ్చినప్పుడల్లా మరమ్మతులు చేస్తూ వినియోగిస్తున్నారని, ప్రస్తుతం మోటార్ పనిచేయకపోవడంతో పది రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయిందని తెలిపారు.

**అధికారుల దృష్టికి తీసుకెళ్లినా..**

బోర్ మోటార్ పనిచేయని విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు స్థానికులు చెప్పారు. సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయాన్ని పలుమార్లు సంప్రదించినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు మోటార్ అందుబాటులోకి రాకపోవడంతో నీటి సమస్య కొనసాగుతోందన్నారు.

**కొత్త మోటార్ ఏర్పాటు చేయాలి**



పాత మోటార్ తరచూ మరమ్మతులకు గురవుతున్న నేపథ్యంలో కొత్త మోటార్ పంప్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పాత మోటార్‌కు మరమ్మతులు చేసి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించడం కంటే కొత్త మోటార్ ఏర్పాటు చేస్తే భవిష్యత్‌లో ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు.తాగునీరు అత్యవసర అవసరం కావడంతో అధికారులు వెంటనే స్పందించి, కొత్త మోటార్ ఏర్పాటు చేసే వరకు ప్రత్యామ్నాయంగా నీటి సరఫరా చేపట్టాలని కోరుతున్నారు. పది రోజులుగా కొనసాగుతున్న సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపి వార్డులో సాధారణ నీటి సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# తరగతి గదులు మూగబోతున్నాయి అధికారులు స్పందించాలి

### -- –ఉపాధ్యాయుల సమయాన్ని పూర్తిగా బోధనకే కేటాయించాలి: మహేందర్ జాధవ్

**నేరడిగొండ, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనకు ఆటంకం కలుగుతోందని, ఉపాధ్యాయుల విలువైన సమయం బోధనకు బదులుగా ఆన్‌లైన్ డేటా నమోదు, ఇతర బోధనేతర పనులకే వెచ్చించాల్సి వస్తోందని మహేందర్ జాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నేరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయులను వివిధ పాలనాపరమైన, బోధనేతర పనులకు వినియోగించడం వల్ల ముఖ్యంగా గ్రామీణ, పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆన్‌లైన్ డేటా నమోదు తదితర పనుల కోసం ఉపాధ్యాయులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడంతో తరగతులకు అవసరమైన సమయం తగ్గిపోతోందన్నారు. దీంతో పాఠశాలల్లో బోధనా ప్రక్రియకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యాశాఖ క్యాలెండర్ ప్రకారం విద్యార్థులకు సక్రమంగా బోధన



అందించాలంటే ఉపాధ్యాయుల పూర్తి సమయాన్ని బోధనకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించి, వారిని పూర్తిగా తరగతి గదులకే పరిమితం చేయాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులను సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని మహేందర్ జాధవ్ హెచ్చరించారు.

## సిరికొండకు పదో తరగతి పరీక్షా కేంద్రం కోసం కసరత్తు



**సిరికొండ, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రం లో పదో తరగతి పరీక్షా కేంద్రం మంజూరు చేయించేందు కు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ మేర కు మండల విద్యాశాఖ అధికారి సునీల్ ఆధ్వర్యం లో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. సిరికొండలో పరీక్షా కేంద్రం ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలపై వారి అభిప్రాయాలను సేకరించా రు. పరీక్షా కేంద్రం ఏర్పాటుకు అవసరమైన సౌకర్యాలను కల్పిం చేందుకు గ్రామ సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. ఈ సంద ర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రేయ మాట్లాడుతూ సిరికొండ కు పదో తరగతి పరీక్షా కేంద్రం రావడం సంతోషకరమైన విషయమన్నారు. మాజీ సర్పంచ్ ఎస్కే బషీర్ మాట్లాడుతూ సిరికొండ మండల సాధన కోసం గతంలో రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించి ఎంతో కృషి చేశామని తెలిపారు. మండలం ఏర్పడిన నేపథ్యంలో విద్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పదో తరగతి పరీక్షా కేంద్రంతో పాటు భవిష్యత్‌లో సిరికొండకు ప్రభుత్వ జూనియర్ కళాశాల తీసుకురావడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్ ,గ్రామ పెద్దలు బాలాజీ, సునీల్ పటేల్, గొర్బండ్ సందీప్, తిరుపతి, రాములు, ముత్యపు శివశంకర్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్, ప్రీ ప్రైమరీ పా ఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3,(ప్రజా జ్యోతి)** శనివారం గుడిహ త్నూర్ మండలం వైజాపూర్ గ్రామం లో మండల పరిషత్ ప్రాథ మిక (ఎంపీపీఎస్) ప్రీ–ప్రైమరీ పాఠశాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పా ఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధనా విధానం, మౌలిక వసతులు, మధ్యా హ్నభోజన నాణ్యతను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు అనంతరం చిన్నారులతో సరదాగా ముచ్చటించి వారి విద్యా నైపు ణ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, చిన్నతనంలోనే పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికా హారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయవ చ్చని వెల్లడించారు. ఉపాధ్యాయులు మరింత అంకితా భావంతో పనిచేసి నాణ్యమైన విద్యాబోధన అందించాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ పరిశీలనలో ఉట్నూర్ ఏ ఎస్పీ రుత్విక్ సాయి కోటే, డీఎంహెచ్ఓ సాధన, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత, స్థానిక సర్పంచ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాజా వార్త .... బొగ్గు గని కార్మికులకు చెల్లించే బోనస్ (పీఎల్ఆర్) పై చర్చలు సఫలం

**కోల్ ఇండియా బోనస్ (పీఎల్ఆర్) పై తొలగిన ఉత్కంఠ**

**కోల్ ఇండియా,సింగరేణి కార్మికులకు రూ.1,10,250 బోనస్ (పీఎల్ఆర్) ఖరారు**

**రూ.1.08 లక్షలు ప్రతిపాదించిన యాజమాన్యం..**

**రూ.1.20 లక్షల కోసం యూనియన్ల పట్టుబాటు**

**గత ఏడాది రూ.1,03,000.. ఈసారి రూ.7,250 పెంపు**

**అక్టోబర్ 15న ఖాతాల్లో కోల్ ఇండియా లో జమ.. సింగరేణి కార్మికులకు దీపావళి సందర్భంగా చెల్లింపు**




**మంచిర్యాల, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** కోల్కతా లో ఈరోజు జరిగిన అపెక్స్ జే సి సి సమావేశం లో ఈ సంవత్సరం 1,10,250 రూ.బోనస్ చెల్లించాలని ఒప్పందం జరిగింది. ఈ సమావేశం లో బి ఎం ఎస్ నుంచి యూనియన్ నాయకులు, కొత్తకాపు లక్ష్మారెడ్డి, హర్భజన్ సింగ్ సిద్దు, లఖన్లాల్ మెహతో, రామానందన్ మరియు కోల్ ఇండియా అధికారులు ,సింగరేణి తరపున గౌతం పొట్రూ గారు(డైరెక్టర్),జి.వి కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు. కోల్ ఇండియా కార్మికులకు రూ.1,10,250 బోనస్ ఖరారు కాగా ,సుదీర్ఘ చర్చల అనంతరం అపెక్స్ జేసీసీలో ఒప్పందం కుదిరింది .కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు 2025--2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన దసరా పండుగ బోనస్ (పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్--పీఎల్ఆర్)గా ఒక్కొక్కరికి రూ.1,10,250 చెల్లించాలని శనివారం జరిగిన అపెక్స్ జాయింట్ కమిటీ సమావేశంలో నిర్ణయించారు. సుదీర్ఘ చర్చల అనంతరం యాజమాన్యం, కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ మొత్తంపై ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ నెల 15న బోనస్ ను చెల్లిస్తారు . కోల్ ఇండియా ఛైర్మన్ బి. సాయిరామ్ అధ్యక్షతన శనివారం ఉదయం 11.30 గంటలకు సమావేశం ప్రారంభమైంది. తొలుత ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ (ఓఎస్‌హెచ్) కోడ్--2020పై ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటల తర్వాత బోనస్ మొత్తంపై చర్చలు ప్రారంభమయ్యాయి. బోనస్ చర్చల్లో కార్మిక సంఘాల ప్రతినిధులు తొలుత ఒక్కొక్కరికి రూ.1.20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన కోల్ ఇండియా యాజమాన్యం మొదట రూ.1.08 లక్షలు చెల్లించేందుకు ప్రతిపాదించింది. చర్చల క్రమంలో కార్మిక సంఘాలు తమ డిమాండ్‌ను రూ.1.15 లక్షలకు తగ్గించగా, యాజమాన్యం తన ప్రతిపాదనను రూ.1.09 లక్షలకు పెంచింది. చివరకు ఇరువర్గాల మధ్య సుదీర్ఘ చర్చలు జరగడంతో రూ.1,10,250 బోనస్‌గా చెల్లించేందుకు అంగీకారం కుదిరింది.

### సుమారు 1.96 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం

ఈ నిర్ణయంతో కోల్ ఇండియా పరిధిలోని సుమారు 1,96,753 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు ప్రయోజనం కలగనుంది. 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 మధ్య పదవీ విరమణ చేసిన సుమారు 8,351 మంది మాజీ ఉద్యోగులకు కూడా నిబంధనల ప్రకారం బోనస్ అందనుంది. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లో పనిచేస్తున్న సుమారు 32 వేల మంది ఉద్యోగులకు సైతం ఈ నిర్ణయం ద్వారా ప్రయోజనం కలగనుంది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు కార్మిక సంఘాల తరపున బీఎంఎస్ నుంచి కె. లక్ష్మారెడ్డి, హెచ్ఎంఎస్ నుంచి హర్భజన్ సింగ్ సిద్ధూ, సీఐటీయూ నుంచి డి.డి. రామానందన్, ఏఐటీయూసీ నుంచి లఖన్‌లాల్ మహతో పాల్గొన్నారు. యాజమాన్యం తరపున మార్కెటింగ్ డైరెక్టర్‌గా, హెచ్ఆర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న ముకేష్ చౌదరి, డైరెక్టర్ ఫైనాన్స్ ముకేష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. కాగా బోనస్ చర్చల్లో చోటు కోసం ఐఎన్‌టీయూసీ పిటిషన్ వేసింది .బోనస్ చర్చల్లో తమ యూనియన్ ప్రతినిధికి కూడా అవకాశం కల్పించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. అయితే శనివారం నాటికి ఈ పిటిషన్ విచారణకు జాబితా కాలేదు. దీంతో అపెక్స్ జాయింట్ కమిటీ సమావేశంలో బోనస్ చర్చలు, నిర్ణయం యథావిధిగా కొనసాగాయి.కోలిండియా లో ఈ నెల 15 న బోనస్ చెల్లించాలని నిర్ణయించబడింది. కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్), దాని అనుబంధ సంస్థలతో పాటు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లో పనిచేస్తున్న కార్మికులకు 2025--2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన దసరా, దీపావళి పండుగ బోనస్ (పీఎల్ఆర్) ఖరారైంది. ఒక్కో కార్మికుడికి రూ.1,10,250 చెల్లించాలని శనివారం జరిగిన అపెక్స్ జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ కోల్ ఇండస్ట్రీ (అపెక్స్ జేసీసీ) సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది చెల్లించిన రూ.1,03,000తో పోలిస్తే ఈసారి రూ.7,250 పెరిగింది. బోనస్ మొత్తాన్ని 2026 అక్టోబర్ 15న కోల్ ఇండియా పరిధిలోని కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. సింగరేణి కార్మికులకు మాత్రం దీపావళి సందర్భంగా బోనస్ చెల్లించనున్నారు. బోనస్ మొత్తం ఖరారు కావడంతో కోల్ ఇండియా, సింగరేణి కార్మికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. సుదీర్ఘ చర్చల అనంతరం, ?1.10,250 పి ఎల్ ఆర్ మొత్తానికి ఒప్పందం కుదిరినట్లు సమాచారం.యూనియన్ల తరపున బీఎంఎస్ నుండి కె. లక్ష్మా రెడ్డి, హెచ్ఎంఎస్ నుండి హర్భజన్ సింగ్ సిధు, సిఐటియు నుండి డి.డి. రామానందన్, మరియు ఏఐటియుసి నుండి లఖన్‌లాల్ మహతో ప్రాతినిధ్యం వహించారు. యాజమాన్య ప్రతినిధులలో మార్కెటింగ్ డైరెక్టర్ మరియు మానవ వనరుల ఇన్‌చార్జ్ అయిన ముఖేష్ చౌదరి, మరియు ఫైనాన్స్ డైరెక్టర్ అయిన ముఖేష్ అగర్వాల్ ఉన్నారు. దాదాపు 1.97 లక్షల మంది నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు లబ్ది పొందుతారు. ఏప్రిల్ 1, 2026 నాటికి, కోల్ ఇండియాలో 196,753 మంది నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఉన్నారు .నిర్ణీత నిబంధనల ప్రకారం, అర్హులైన పదవీ విరమణ చేసిన ఉద్యోగులు కూడా పీఎల్ఆర్ ) ప్రయోజనాన్ని పొందుతారు. అందిన సమాచారం ప్రకారం, ఏప్రిల్ 1, 2025 మరియు మార్చి 31, 2026 మధ్య పదవీ విరమణ చేసిన సుమారు 8,351 మంది బొగ్గు కార్మికులు కూడా ఈ ప్రయోజనాన్ని పొందే అవకాశం ఉంది. అదనంగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లోని సుమారు 32,000 మంది ఉద్యోగులకు కూడా పీఎల్ఆర్ అందుబాటులో ఉంది. పి ఎల్ ఆర్ చర్చల్లో తమ ప్రతినిధిని చేర్చాలని కోరుతూ ఐ ఎన్ టి యూ సి కలకత్తా హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసింది. అయితే, శనివారం కూడా ఐ ఎన్ టీ యు సి పిటిషన్‌ను విచారణకు జాబితా చేయలేదు.

### లి రూ.1.20 లక్షల కోసం యూనియన్ల పట్టుబాటు

2025--2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పీఎల్ఆర్ బోనస్ ఖరారుపై యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధుల మధ్య శనివారం చర్చలు జరిగాయి. తొలుత యాజమాన్యం ఒక్కో కార్మికుడికి రూ.1.08 లక్షలు చెల్లించే ప్రతిపాదనను ముందుకు తీసుకురాగా, జాతీయ కార్మిక సంఘాలు రూ.1.20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశాయి. పండుగ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో కార్మికులకు మెరుగైన బోనస్ అందించాలని సంఘాల ప్రతినిధులు పట్టుబట్టారు. చివరకు చర్చల అనంతరం ఒక్కో కార్మికుడికి రూ.1,10,250 చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో బోనస్‌పై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.

### గత ఏడాది రూ.1.03 లక్షలు

2025లో కోల్ ఇండియా తన స్వర్ణోత్సవ సంవత్సరం సందర్భంగా కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,03,000 పీఎల్ఆర్ బోనస్ చెల్లించింది. ఈ మొత్తంతో కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 2.1 లక్షల మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులతో పాటు సింగరేణిలోని సుమారు 38 వేల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరింది. అర్హత, హాజరు ఆధారంగా ప్రోరేటా పద్ధతిలో బోనస్ చెల్లింపులు చేపట్టారు. గత ఏడాది కోల్ ఇండియాపై సుమారు రూ.2,153.82 కోట్ల ఆర్థిక భారం పడగా, సింగరేణికి సుమారు రూ.380 కోట్ల భారం ఏర్పడింది. ఈ ఏడాది బోనస్ రూ.1,10,250కు చేరడంతో గత ఏడాదితో పోలిస్తే కార్మికులకు అదనంగా రూ.7,250 అదనంగా అందనుంది.

### 2010- 2011 నుంచి పెరుగుతున్న బోనస్

కోల్ ఇండియా కార్మికులకు చెల్లిస్తున్న పండుగ బోనస్ గత పదిహేనేళ్లలో క్రమంగా పెరుగుతూ వచ్చింది. 2010- 2011లో రూ.21,000గా ఉన్న బోనస్ 2014-2015 నాటికి రూ.48,500కు, 2019-2020లో రూ.68,500కు చేరింది. 2020-2021లో రూ.72,500, 2021-2022లో రూ.76,500 చెల్లించారు. 2022-023లోనూ రూ.76,500 కొనసాగగా, 2023-2024లో రూ.93,750కు పెరిగింది. 2024-2025లో రూ.1,03,000కు చేరగా, 2025-2026లో రూ.1,10,250గా ఖరారైంది. తాజా నిర్ణయంతో బోనస్ మొత్తం మరోసారి పెరిగింది.

### కార్మికులకు పండుగ ఖర్చులకు ఊరట

కోల్ ఇండియా పరిధిలో దసరా సందర్భంగా, సింగరేణి సంస్థ లో దీపావళి పండుగల సందర్భంగా చెల్లించే ఈ పీఎల్ఆర్ బోనస్ కార్మికులకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుంది. కుటుంబ అవసరాలు, పండుగ కొనుగోళ్లు, పిల్లల ఖర్చులు తదితర అవసరాలకు ఈ మొత్తం తోడ్పడుతుంది. బోనస్ మొత్తంపై యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య చర్చలు ముగిసి తుది నిర్ణయం వెలువడటంతో కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. కోల్ ఇండియా కార్మికులకు అక్టోబర్ 15న బోనస్ అందనుండగా, సింగరేణి కార్మికులు దీపావళి సందర్భంగా అందుకోనున్నారు.

# కోల్ ఇండియా కార్మికులకు రూ.1,10,250 పీఎల్ఆర్ బోనస్‌పై ఒప్పందం

**సింగరేణి కార్మికులకు కూడా వెంటనే లాభాల వాటా బోనస్ ప్రకటించాలి**

**ఏబీకేఎంఎస్--బీఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యుడు పి. మాధవ నాయక్**

**మంచిర్యాల, 3, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఒక్కొక్కరికి రూ. 1,10,250 చొప్పున పీఎల్ఆర్ (పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్) బోనస్ చెల్లించేందుకు ఒప్పందం కుదరడం సంతోషకరమని ఏబీకేఎంఎస్--బీఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యుడు పి. మాధవ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఇదే తరహాలో సింగరేణి కార్మికులకు కూడా 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటా బోనస్‌ను వెంటనే ప్రకటించి, దసరా పండుగకు ముందే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కోల్‌కతాలో శనివారం (03-10-2026) జరిగిన కోల్ ఇండియా అపెక్స్ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ (ఏపెక్స్ జేసీసీ) సమావేశంలో కోల్ ఇండియా యాజమాన్యం, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు, వివిధ కేంద్ర కార్మిక సంఘాల నాయకులు పాల్గొని పీఎల్ఆర్ బోనస్‌పై విస్తృతంగా చర్చించారు. కోల్ ఇండియా ఛైర్మన్ బి. సాయిరామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తొలుత ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్--2020పై ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటల తర్వాత బోనస్ మొత్తంపై చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ చర్చల్లో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి కార్మికుల తరపున పాల్గొని, కార్మికులకు న్యాయమైన బోనస్ అందించాల్సిన అవసరాన్ని బలంగా ప్రస్తావించారు. చర్చల అనంతరం కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 1,10,250 పీఎల్ఆర్ బోనస్ చెల్లించేందుకు ఒప్పందం కుదిరింది. ఈ మొత్తాన్ని దసరా పండుగ సందర్భంగా



చెల్లించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో బీఎంఎస్ తరపున కొత్తకాపు లక్ష్మారెడ్డి, హెచ్ఎంఎస్ తరపున హర్భజన్ సింగ్ సిద్ధు, ఏఐటీయూసీ తరపున లఖన్‌లాల్ మెహతో, సీఐటీయూ తరపున రామానందన్ తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. సింగరేణి తరపున డైరెక్టర్ గౌతమ్ పోట్రూ, జి.వి. కిరణ్ కుమార్ హాజరయ్యారు.

**సింగరేణి లాభాల వాటా బోనస్‌పై తక్షణ నిర్ణయం తీసుకోవాలి....**

సింగరేణి సంస్థలో రెండు దశాబ్దాలకు పైగా కార్మికులకు లాభాల వాటా బోనస్ చెల్లించే సంప్రదాయం కొనసాగుతోందని పి. మాధవ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు. సింగరేణి కార్మికులకు దసరా పండుగ సందర్భంగా లాభాల వాటా బోనస్ చెల్లించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. అయితే, 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సంస్థ వాస్తవ లాభాలను ఇప్పటివరకు ప్రకటించకపోవడం, కార్మికులకు చెల్లించాల్సిన లాభాల వాటా బోనస్‌పై స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళనకరమని అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపులో




కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కార్మికుల శ్రమ, అంకితభావం వల్లే సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. సంస్థకు లాభాలు వచ్చినప్పుడు వాటిలో కార్మికులకు న్యాయమైన వాటా అందించడం ద్వారా యాజమాన్యం, కార్మికుల మధ్య పరస్పర విశ్వాసం మరింత బలోపేతమవుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను ప్రకటించాలని మాధవ నాయక్ డిమాండ్ చేశారు. ఆ లాభాల ఆధారంగా కార్మికులకు చెల్లించాల్సిన లాభాల వాటా బోనస్ మొత్తాన్ని ఖరారు చేసి, తక్షణమే ప్రకటించాలని కోరారు. దసరా పండుగకు ముందే బోనస్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కోల్ ఇండియా కార్మికులకు రూ. 1,10,250 పీఎల్ఆర్ బోనస్ చెల్లించేందుకు ఒప్పందం కుదిరిన నేపథ్యంలో సింగరేణి కార్మికుల విషయంలోనూ యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. సింగరేణి కార్మికులకు కూడా లాభాల వాటా బోనస్‌పై వెంటనే నిర్ణయం తీసుకుని, వారి కుటుంబాల్లో పండుగ ఆనందాన్ని నింపాలని పి. మాధవ నాయక్ డిమాండ్ చేశారు.

# గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం







**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**వైజాపూర్ లో ఘనంగా మె గా ఉచిత వైద్య శిబిరం**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3,(ప్రజా జ్యోతి)** ఓగ్రామీణ ప్రాంత ప్రజల ఆరో గ్యమే ప్రభుత్వ లక్ష్యం అని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం గుడిహత్నూర్ మండలం వైజాపూర్ గ్రామంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, గ్రామీణ నిరుపేదల కు నాణ్యమైన వైద్యం అం దించేందుకు ఏర్పాటు చేసి న ఈ శిబిరానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించిందనీ, నిపుణులైన వైద్యుల బృందం రోగులను క్షుణ్ణంగా పరీక్షించి, అవసరమైన మందులను ఉచితంగా పం పిణీ చేయడం జరిగిందని అన్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిరుపేద లకు ఇటువంటి ఉచిత వై ద్య శిబిరాలు ఎంతగానోదో హదపడతాయని, ఆరోగ్య శిబిరాలను సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన వైజాపూర్ మెడికల్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇటువం టి సేవా కార్యక్రమాలకు పో లీసు శాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సా యి కోటే, డీఎంహెచ్ఓ సాధ న, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత, స్థానిక సర్పంచ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఎస్ సి 2000 బ్యాచ్ రూ.30 వేల ఆర్థిక సాయంమానవతను చాటుకున్న మిత్రబృందం



ఖానాపూర్ అక్టోబర్3( ప్రజా జ్యోతి )ఖానాపూర్ పట్టణానికి చెందిన మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు ఎస్ఎస్సీ 2000 మిలీనియం బ్యాచ్ సభ్యులు. ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన గిర్దవారి వెంకటరమణ తల్లి గంగుబాయి గత వారం మృతి చెందడంతో, చలించిన మిత్రులు నిరుపేద కుటుంబానికి చెందిన తమ మిత్రుడికి ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించారు. ఈ మేరకు రూ.30 వేలనగదు ఆర్థిక సాయాన్ని ఆయన ఇంటికి వెళ్లి శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో జన్నారపు శంకర్, వేల్పుల నవీన్, సట్ల శశిధర్, లక్ష్మణ్, నరేష్, సబ్బని రాజశేఖర్, బత్నాన్ శేఖర్, జోగు రాజేశ్వర్, దూడ మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం సహాయం అందించిన మిత్ర బృందానికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు మానవత దృక్పథాన్ని చాటి సహాయం అందించిన పదవ తరగతి 2000 బ్యాచ్ సభ్యులను పట్టణవాసులు అభినందించారు

## లింగట్ల నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేసిన ఆడే గజేందర్



నేరడిగొండ, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):మండలంలోని లింగట్ల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, స్థానిక సర్పంచ్ మల్లేష్ పటేల్‌తో కలిసి శనివారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. పంచాయతీ భవన నిర్మాణం పూర్తయితే గ్రామస్తులకు పాలనా సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందుబాటులోకి వస్తాయన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత లింగట్ల గ్రామానికి చెందిన లబ్ధిదారు సాబ్లే దూరి భాయికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 27,500 సహాయక చెక్కును ఆడే గజేందర్ స్వయంగా లబ్ధిదారు ఇంటికి వెళ్లి అందజేశారు. ఆపదలో ఉన్న పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, మాజీ ఎంపీపీ సాబ్లే ప్రేమ్ సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాబ్లే కైలాష్, ఆత్మ డైరెక్టర్లు అందు సింగ్, కుంట శంకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, పార్టీ నాయకులు బుక రాములు, ఎండీ సద్దాం, మురళి గౌడ్, మౌలానా, ఇందల్ సింగ్, నూర్ సింగ్, ఈశ్వర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ కోర్టు ఇంచార్జి జడ్జిగా శ్రీమతి నిఖిత

**బదిలీపై వెళ్లిన ఇంచార్జి జడ్జి కుమారి భవిష్య కి వీడ్కోలు**



ఖానాపూర్ అక్టోబర్ 3( ప్రజా జ్యోతి )ఖానాపూర్ కోర్టుకు నూతన ఇంచార్జి జడ్జిగా నియమితులైన శ్రీమతి బి. నిఖిత కి ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఖానాపూర్ కోర్టు విధుల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ సహకరిస్తామన్నారు అదే సమయంలో బదిలీపై వెళ్తున్న జడ్జి భవిష్య కి బార్ అసోసియేషన్ సభ్యులు ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. బదిలీపై వెళ్తున్న భవిష్య సేవలను కొనియాడుతూ కోర్టు విధుల్లో వారు అందించిన సహకారాన్ని న్యాయవాదులు అభినందించారు.కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మట్టేరి రాజశేఖర్, కార్యదర్శి బాశెట్టి శివ, సీనియర్ న్యాయవాది వెంకట మహేంద్ర, సళ్ల ప్రశాంత్ రెడ్డి కార్యవర్గ సభ్యులు షబ్బీర్ పాషా, నరేంద్రనాథ్, షేక్ ఖదీర్, రచమల్ల అశోక్ తదితర న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఎసి ఎస్ లు ఆర్థికంగా బ లపడేలా ప్రత్యేక చర్యలు తీ సుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3,(ప్రజా జ్యోతి) పీఏసీఎస్‌లు ఆర్థికంగా బలపడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) ప్ర ధాన కార్యాలయంలో ఆ యన పర్సన్ ఇన్ ఛార్జ్ క మిటీ సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పనితీరు, ఆర్థిక స్థితిగతులపై, జి ల్లాలోని పీఏసీఎస్‌ల ద్వారా అందిస్తున్న సేవలు, బ్యాంకింగ్ కార్యకలాపాల పురోగ తిపై సమీక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంఘాల వ్యాపార వృద్ధిని మరింత పెంచేలా ప్రత్యేక దృష్టి సారించి, మెరుగైన పనితీరు కనబరచాలని సూచించారు. నాబార్డ్ ఆధ్వర్యంలోని 'పీ ఏసీఎస్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్' అలాగే 'ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యం నిల్వ పథకం' ల అమలుకు సం బంధించి అర్హత ఉన్న సం ఘాలను గుర్తించి, వాటి అభివృద్ధికి తగిన తోడ్పాటు అందించాలని ఆదేశించారు. సంఘాల వ్యాపార వృద్ధిలో భాగంగా డిపాజిట్లు, రుణాల మంజూరు వంటి అంశా లపై సమీక్షించి, సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రూ, జిల్లా సహ కార అధికారి సత్యనా రాయణ, డీసీసీబీ సీఈఓ ఆర్. చంది విశ్వేశ్వర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోమాతకు ఘనంగా హారతి



బాసర అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)నిర్మల్ జిల్లా బాసర శ్రీ వేద భారతి పీఠంలో ప్రతి శనివారం నిర్వహించే గోహారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ముందు రుద్ర హోమం రుద్రాభిషేకం నిర్వహించి గోహారితి కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు భారతదేశానికి వ్యవసాయం వెన్నుముక ఆ వ్యవసాయానికి గోవులను పూజించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని స్వామీజీ తెలియజేశారు వచ్చిన భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు

## వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

**డిఆర్ డి ఓ రాథోడ్ రవీందర్**

**ఘణంగా వృద్ధుల దినోత్సవం**



ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3,(ప్రజా జ్యోతి)వృద్ధులను గౌరవించడం మ న సంస్కృతి, సంప్రదాయం లో భాగమని, వారి జీవిత అనుభవాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని డి అర్ డి ఓ రాథోడ్ రవీందర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సెర్ప్ వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాల కార్యక్రమం ద్వారా శనివారం స్థానిక టీటీడీసీలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని దీపారాధనతో ప్రారంభించిన డి అర్ డి ఓ ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులకు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, పథకాల గురించి వివరించారు. వృ ద్ధులకు అవసరమైన సహాయం, సేవలను అందించే దుకు అందుబాటులో ఉన్న ఎల్డర్ లైన్ టోల్‌ఫ్రీ నంబర్ 14567 గురించి అవగాహ న కల్పించారు. వివిధ ప్రభు త్వ శాఖల ద్వారా వృద్ధుల కు అందుతున్న సేవలను స ద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భం గా వృద్ధులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. వృద్ధుల హక్కులను పరిరక్షించడం, వారి సంక్షేమానికి కృషి చేయడం, సమాజంలో వారికి తగిన గౌరవం కల్పించడం వంటి అంశాలపై ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. వృద్ధుల అనుభ వం, విజ్ఞానం కుటుంబానికి, సమాజానికి విలువైనదని కార్యక్రమంలో పాల్గొన్న అధి కారులు పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని వృద్ధుల సంఘాల్లో పనిచేస్తున్న జిల్లా, మండల సమాఖ్యల అధ్యక్షులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు వృద్ధుల సంక్షేమం కోసం వారు చేస్తున్న సేవలను అభి నందించారు. ఈకార్యక్రమంలో జిల్లా వృద్ధుల సంఘం అధ్యక్షుడు దేవీదాస్ దేశ్ పాండే, అడిషనల్ ఏ పి డి సునందన్, డి పి ఎం లు, ఏ పి ఎంలు, వివిధ మండలాల మండల సమైక్య అధ్యక్షులు, సిబ్బంది, వృద్ధుల మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక స్థైర్యం, స్త్రీ సాధి కారతే 'బియాండ్ ది హొరై జన్' లక్ష్యం







**కష్టాలను ధైర్యంగా ఎదుర్కొ ని ముందుకు సాగాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**మహిళలు ఎందులోనూ తక్కువ కాదు**

**మూస ధోరణులు మారాలి**

**మానసిక ఆరోగ్య ప్రచార కర్త సెహర్ హష్మీ**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3,(ప్రజా జ్యోతి)** మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించడంతోపాటు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే 'బియాండ్ ది హొరైజన్: ఎరైడ్ ఫర్ రెసిలియన్స్' జాతీయ ప్రచార యాత్ర ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులు, కష్టాలు, మానసిక కుంగుబాటును ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. శనివారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో 'బియాండ్ ది హొరైజన్: ఎ రైడ్ ఫర్ రెసిలియన్స్' జాతీయ ప్రచార యాత్రపై జిల్లా క లెక్టర్ రాజర్షి షా, మానసిక ఆరోగ్య ప్రచారకర్త సెహర్ హష్మీతో కలిసి మీడియా స మావేశం నిర్వహించారు. యాత్ర ఉద్దేశాలు, ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానసిక ఆరోగ్యం ఎంతో కీ లకమైన అంశమన్నారు. భ విష్యత్తు గురించి అతిగా ఆందోళన చెందకుండా, ప్ర స్తుతం ఉన్న పరిస్థితులను అర్థం చేసుకుంటూ జీవితాన్ని సానుకూల దృక్పథంతో కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు చదువు, ఉద్యోగం, వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు మానసి కంగా దృఢంగా ఉండాలని పేర్కొన్నారు. సమాజంలో బాలురు, బాలికల మధ్య ఎలాంటి వివక్ష, అసమాన తలు ఉండకూడదని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ సమానమే అనే భావనతో ముందుకు సాగాలని సూ చించారు. ఎవరైనా ఏదైనా విషయంలో ఆశించిన స్థాయిలో రాణించలేక పోయి నప్పుడు వారిని చులకనగా చూడకుండా ప్రోత్సహించాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులు, మిత్రులు, సమాజంపై ఉందన్నారు. ఎవరైనా మానసికంగా కుంగుబాటుకు గురైనట్లు అనిపిస్తే సమస్యను ఒంటరిగా ఎదుర్కోవద్దని సూచించారు. కుటుంబ సభ్యులు, మిత్రులు లేదా వైద్య నిపుణులతో మాట్లాడటం ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొనే అవకాశం ఉంటుందని తెలిపారు. మానసిక ఆరోగ్యంపై ఉన్న అపో హలను తొలగించి, అవసర మైనప్పుడు సహాయం కోరేలా ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంద న్నారు.బియాండ్ ది హొరై జన్' ప్రచార యాత్రలో భా గంగా ఆదిలాబాద్‌లోని ప్ర భుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్ అండ్ కామర్స్)లో విద్యార్థు లకు మానసిక ఆరోగ్యంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు మంచి స్పందన లభించిందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా బాలికలు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారని చెప్పారు. మానసిక ఆరోగ్యంపై పట్టణ ప్రాంతాలతోపాటు మారుమూల ప్రాంతాల్లోనూ విస్తృ త అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై ప్రజల్లో చైత న్యం తీసుకురావడంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కీ లకపాత్ర పోషించాలని మీడియా ప్రతినిధులను కోరారు.మానసిక ఆరోగ్య ప్రచా రకర్త సెహర్ హష్మీ మాట్లాడుతూ తాను ఆరో తరగతి చదువుతున్నప్పటి నుంచే పెద్దయ్యాక రాయల్ ఎన్ ఫీ ల్డ్ బైక్ నడపాలనే కల ఉండేదన్నారు. అయితే అనారోగ్య సమస్యల కారణంగా కొంతకాలం ఆకలను నెరవేర్చుకోలేకపోయానని తెలిపారు. 2021లో బైక్ నడపడం నేర్చుకున్నానని, 2024లో సొంతంగా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ కొనుగోలు చేసినట్లు వివరించారు. 2025లో తొలి ప్రచార యాత్రను నిర్వహించానని, ప్రస్తుతం రెండో 'బియాండ్ దిహొరై జన్: ఎ రైడ్ ఫర్ రెసిలియన్స్' ప్రచార యాత్రను కొన సాగిస్తున్నట్లు తెలిపారు. బైక్ యాత్ర ద్వారా మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతోపాటు మహిళల సామర్థ్యంపై సమాజంలో ఉన్న మూస ధోరణులను మార్చాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. మహిళలు ఏ విషయం లో నూ పురుషుల కంటే తక్కు వ కాదని, వారికి అవకాశం కల్పిస్తే ఏ రంగంలోనైనా త మ ప్రతిభను చాటుకోగలర ని సెహర్ హష్మీ అన్నారు. మహిళలు బైక్ నడపడం, సాహస యాత్రలు చేయడం వంటి అంశాలపై సమాజం లో ఉన్న సంప్రదాయ అభి ప్రాయాలు, మూస ధోరణులు మారాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించడంతో పాటు, తమల క్ష్యాలను సాధించేందుకు వారిని ప్రోత్సహించడమే యా త్ర ఉద్దేశమని వివరించారు.అనంతరం మానసిక ఆరో గ్యం పై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలె క్టర్ రాజర్షి షా ఆవిష్కరించారు. అంతకుముందు ప్రభు త్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్ అండ్ కామర్స్)లో నిర్వహిం చిన కార్యక్రమంలో కలెక్టర్, మానసిక ఆరోగ్య ప్రచారకర్త సెహర్ హష్మీ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థు లకు మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచన, మహిళా సాధికారత తదితర అంశాలపై అవ గాహన కల్పించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రచార యాత్ర రైడర్లు పరాస్, అమిత్ త్యాగి, రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ అతిక్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# భగవత్ సన్నిధి లోనే మానవాళికి మనశ్శాంతి







**శ్రీ విల్లు పుత్తూరు పీఠాధిపతులు శ్రీ రామానుజ జీయర్ స్వామి**

**ఖానాపూర్ లోని పలు ఆలయాల సందర్శన**

**ఖానాపూర్ అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి)** భగవత్ సన్నిధిలోనే మానవాళికి మనశ్శాంతితో పాటు ఆధ్యాత్మిక చింతన కలుగుతుందని శ్రీ విల్లి పుత్తూరు పీఠాధిపతులు శట గోపముని శ్రీ రామానుజా జీయర్ స్వామి అన్నారు నిర్మల్ జిల్లా పర్యటన సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని మొదట శ్రీ గోదా కృష్ణ మందిరం సందర్శించి అనంతరం పట్టణంలోని పద్మావతి నగర్ లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో స్వామివారి దర్శనాన్ని చేసుకొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు తమిళనాడులోని శ్రీ వేల్లిపుత్తూరు 23వ జీయర్ ఆలయాల సందర్శనతో పాటు అర్చకుల వేద పండితుల సన్మాన గ్రహీతలను చేశారు ఈ సందర్భంగా జీయర్ స్వామికి అత్యంత ఘనంగా పూర్ణకుంభ స్వాగతం తో పాటు మహిళల మంగళ హారతులతో ఆలయాలకు స్వాగతించారు ఈ కార్యక్రమం లో చక్రపాణి నరసింహామూర్తి చక్రపాణి వామనాచారి ఉద్దిపర్తి వెంకటరమణాచారి పరంకుషా చారి టీకే కన్నన్ పండితులు ఇందుర్తి కళ్యాణ్ ఆచార్యతో పాటు పలువురు స్వామివారి ఆశీస్సులు పొందారు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డకట్ల రాజన్న మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ కౌన్సిలర్లు బోప్పారపు సత్యవతి నిమ్మల రమేష్ తోపాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ అల్లాడి వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మంగళ శాసనాలను పొందారు అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీశ్రీశ్రీ చక్రపాణి వాసుదేవ చార్యుల స్వగృహంలో స్వామివారు చేశారు రాత్రి అక్కడే బస చేశారు

# పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ఏకరూప దుస్తులకు ట్టడం పై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

సెర్ప్ సీఈఓ దివ్యదేవ రాజ న్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3,(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చదు వుకుంటున్న పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రభు త్వం ద్వారా కుట్టిస్తున్న ఏక రూప దుస్తులను ఈ నెల ఏడవ తేదీ లోపు పూర్తి చేసి కుట్టిన దుస్తులను పిల్లలకు అందజేయాలని సీఈఓ దివ్య దేవరాజన్ ఆదేశిం చారు. శనివారం హైదరా బాద్ సెర్ప్ కార్యాలయం నుంచి రాష్ట్రములోని 28 జిల్లాల డిఆర్డిఓ డీపీఎంలు, మండలాల ఏపిఎంలు, సీ సీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీ ఈ ఓ దివ్యదేవ రాజన్ మాట్లాడుతూ ఏకరూప దుస్తులు కుట్టి ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటపిక సహనాన్ని పరీక్షించవద్దని, ఇప్ప టికే పలుసార్లు వీసిలో చెప్పి నా కొంతమంది సిబ్బంది ని ర్లక్ష్యం వల్ల ఏకరూప దుస్తు లు అనుకున్న టైంలో అంద జేయడంలో నిర్లక్ష్యం వహి స్తున్నారని అసంతృప్తి వ్య క్తం చేశారు. రాష్ట్రంలో 400 0 మంది ఎఫ్ టిపి లు 18,0 00 మంది వివోఏలు మొ త్తం 22 వేల మంది ఉన్నా రని అయినప్పటికీ అను కున్న సమయంలో లక్ష్యం నెరవేర్చడం లేదని అసహ నం వ్యక్తం చేశారు. ఏకరూ ప దుస్తులను సరియైన స మయానికి కుట్టి ఇవ్వని ఎ డల ఆ సంబంధించిన మండలాల సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో 28 జిల్లాల నుంచి డి ఆర్ డి ఓలు, ఏపీడీలు, డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఆదిలాబాద్ నుంచి పిడి డి ఆర్డి ఓ రాథోడ్ రవీందర్, ఏ పిడి గోవిందరావు, స్టిచ్చింగ్ ఫామ్ డిపిఎం మల్లేష్, ఇత ర డీపీఎం లు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



## శరన్నవరాత్రి ఉత్సవాలకు ముధోల్ ఎమ్మెల్యే కు ఆహ్వానం.



**బాసర సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)** శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ ఈవో, పూజారులు భైంసా పట్టణంలోని ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే రామారావు పటేల్ అందజేసి, ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. అనంతరం ఆలయంలో నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు, కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా, విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగాలని కోరుకున్నారు.

# భూ సమస్యల దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకూడదు

భూముల రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రానిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 3 ,(ప్రజాజ్యోతి ).**

నిర్మల్ జిల్లాలో భూ సమస్యలకు సంబంధించి అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారం, భూముల రీ సర్వే పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సదాబైనమా, దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. సర్వే



బృందం మొత్తం తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రజక నాయి బ్రాహ్మణుల ఉచిత విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3,(ప్రజా జ్యోతి)** రజక, నాయీ బ్రాహ్మణుల ఉచిత విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలనీ కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రజక, నాయీబ్రాహ్మణుల సంఘాల ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రజక, నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం అందిస్తున్న 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు, కొత్త దర ఖాస్తులు, షాపుల మార్పు సమయంలో తలెత్తుతున్న పెండింగ్ బిల్లుల సమస్యలను వెంటనే పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు. వృత్తిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కారాలు చూపాలని విద్యుత్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సోనియా, విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, బిసి, నాయీ బ్రాహ్మణ, రజక, ఇతర సంఘాల ప్రతినిధులు అధికారులు, సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సేవలు,అను భవం సమాజానికి మార్గద ర్శకం

ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 3,(ప్రజా జ్యోతి)** వయోవృద్ధుల సేవలు అనుభవం సమాజానికి మా ర్గదర్శకమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డులు, ప్రశంసలు అందుకున్న ఆది లాబాద్‌కు చెందిన సీనియర్ సిటిజన్లను ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో వయోవృద్ధుల అనుభవం, సేవలు ఎంతో విలువైనవని అన్నారు. తమ జీవితకాలంలో సమాజానికి అందించిన సేవలకు గుర్తిం పుగా రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. వయోవృద్ధులు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఎ మ్మెల్యే ఆకాంక్షించారు. వారి సమస్యలను తన దృష్టికి తీ సుకువస్తే సంబంధిత అధి కారులతో మాట్లాడి పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వయోవృద్ధులసం క్షేమం, గౌరవప్రదమైన జీవ నానికి అవసరమైన సహకా రం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అవా ర్డులు అందుకున్న సీనియర్ సిటిజన్లకు ఎమ్మెల్యే ప్రత్యే కం గా అభినందనలు తెలి యజేసి, వారు మరింత ఆరోగ్యంగా, సంతోషంగా జీ వించాలని ఆకాంక్షించారు.

